# ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
ప్రతీ క్షణం.. ప్రజల పక్షం



రిపోర్టర్లు కావలెను
కాల్ : 9177920459



సంపుటి: 01 | సంచిక: 296 | హైదరాబాద్ | శనివారం | 12-04-2025 | పేజీలు: 08 | వెల 4/-


## శ్రీధర్ బాబు సీఎం పదవికి అర్హుడే.. కానీ తెలివే లేదు

కొత్త సీఎంగా అందుకు మంత్రి శ్రీధర్ బాబు అర్హుడు

ఆయనకు అక్రమ వసూళ్లు అలవాటు లేదు

అందుకే అధిష్ఠానం వెనుకడుగు

నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్

2



## కేటీఆర్.. దమ్ముంటే ఎంపీ పేరు బయటపెట్టు..

కేటీఆర్‌కు ఎంపీ ధర్మపురి అర్వింద్‌కౌంటర్

2

## టెక్స్ పోర్ట్ యూనిట్ ప్రారంభించిన మంత్రులు

భారతదేశంలో మొట్టమొదటిసారిగా సిరిసిల్లలో టెక్స్ పోర్ట్ యూనిట్ ప్రారంభం

తెలంగాణలో మహిళలకు ఉపాధి నిమిత్తం టెక్స్ పోర్ట్ యూనిట్ ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వం

ఈ మేరకు సుమారు 800 మంది మహిళలకి ఉద్యోగ నియామక పత్రాలు అందజేత

ఉద్యోగ శిక్షణనిచ్చి ట్రైనింగ్ సమయంలో రూ.1000 స్టైఫండ్

శిక్షణ అనంతరం సిరిసిల్లలోనే టెక్స్ పోర్ట్‌లో ఉద్యోగం



2

## గచ్చిబౌలి భూముల్లో గోల్‌మాల్.. పదివేల కోట్ల కుంభకోణం

హెచ్‌సీయు భూముల విషయంలో అతి పెద్ద కుట్ర..

కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత విచ్చలవిడిగా విధ్వంసం



**హైదరాబాద్ ఏప్రిల్ 11(ప్రజాక్షేత్రం):**

తెలంగాణలోని గచ్చిబౌలి భూముల్లో ఫైనాన్షియల్ ఫ్రాడ్ జరిగిందని సంచలన ఆరోపణలు చేశారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. దాదాపు రూ.10వేల కోట్ల కుంభకోణానికి కాంగ్రెస్ ప్రభుత్వం తెరతీసిందన్నారు. అటవీ భూమిని అమ్మే అధికారం ప్రభుత్వానికి లేదంటూ ఘాటు విమర్శలు చేశారు.

మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ తాజాగా తెలంగాణభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ..'ఆర్థిక నేరానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెరలేపింది. కాంగ్రెస్ ప్రభుత్వంలో భారీ కుంభకోణాలు జరుగుతున్నాయి. గచ్చిబౌలి భూముల్లో ఫైనాన్షియల్ ఫ్రాడ్ జరిగింది. ఓ బీజేపీ ఎంపీ సహకారంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ స్కాం చేస్తున్నారు. వాల్టా, ఫారెస్ట్ యాక్ట్‌లను

..మిగతా 2లో

## అసెంబ్లీలో పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి.



2

కవిత ప్రతిపాదన అభినందనీయం

ఆమె పోరాటానికి సీపీఐఎం మద్దతు

రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ



2

## కేటీఆర్ బాంబు తుస్సుమంది!

అద్దంకి దయాకర్ స్ట్రాంగ్ కౌంటర్



2

## భూ హక్కుల కోసం చారిత్రాత్మక అడుగులు

భూభారతి చట్టంతో పేదలకు భూమిపై సంపూర్ణ హక్కులు

ఇందిరమ్మ ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రజా సంక్షేమం వైపు దూసుకెళ్తోంది

సీతారామ కాలువ, పోడు భూముల సమస్యలు త్వరలో పరిష్కారం : మంత్రి పొంగులేటి



3

## వర్క్ టూ ఓనర్ పథకం కొనసాగిస్తాం..

పంట నష్ట పోయిన ప్రతి రైతును ఆదుకుంటాం

సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో రైతన్న నేతన్నలకే ప్రాధాన్యతలు

33 వేల కోట్లు రైతు రుణమాఫీ చేశాం : మంత్రి తుమ్మల



2

## కార్మికుల సంక్షేమంలో రాజీలేదు

నేతన్నల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

వేములవాడ ఆలయానికి నిధుల కేటాయింపుతో ధార్మిక అభివృద్ధికి బాసట

విద్య, పరిశ్రమల పరిరక్షణపై బీఆర్ఎస్‌పై మంత్రి ఘాటు విమర్శలు



2

## అది నిజంగా తెలంగాణ ప్రజల దురదృష్టమే..



2

# కేటీఆర్ బాంబు తుస్సుమంది!

**అద్దంకి దయాకర్ స్ట్రాంగ్ కౌంటర్**

**హైదరాబాద్ ఏప్రిల్ 11(ప్రజాక్షేత్రం):**

హెచ్‌సీయూ కంచ గచ్చిబౌలి భూముల వెనకాల రూ.10వేల కోట్ల స్కామ్ కు రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెరలేపిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. ఈ నేపథ్యంలోనే శుక్రవారం కాంగ్రెస్ నేత, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ స్పందించి.. కేటీఆర్‌కు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. కేటీఆర్ బాంబు పేలుస్తాడని చెప్పారని, అయితే కేటీఆర్ తుస్సు బాంబు పేల్చాడని ఆయన సెటైర్లు వేశారు. కేటీఆర్ చేసిన ఆరోపణలు అన్ని అవాస్తవాలేనని, ఎలాంటి ఆధారాలు లేకుండా చెత్త స్టేట్మెంట్లు ఇస్తున్నాడని మండిపడ్డారు. దొంగలే దొంగతనం గురించి చెప్తే ప్రజలు నమ్ముతారా? అని ప్రశ్నించారు. ఎన్ని కష్టాలు వచ్చినా ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోసం డబ్బు తేవాలని సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే.. ప్రభుత్వాన్ని ఏ విధంగా అభాసుపాలు చేయాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తోందన్నారు. సంక్షేమ పథకాలకు, డెవలెప్‌మెంట్ కోసం ప్రభుత్వానికి ఏవిధంగానైనా డబ్బులు రాకుండా చేయడం కోసం బీఆర్ఎస్, బీజేపీలు డ్రామాలు ఆడుతున్నాయని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ స్పష్టం చేశారు.

హెచ్‌సీయూ కంచ గచ్చిబౌలి భూముల విషయంలో రేవంత్ ప్రభుత్వం భారీ కుంభకోణానికి పాల్పడుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శుక్రవారం సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ భూముల వెనకాల రూ.10వేల కోట్ల భారీ స్కామ్‌కు రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెరలేపిందని కేటీఆర్ ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి ఒక బీజేపీ ఎంపీ సహకారంతో ట్రస్ట్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్ ప్రైవేట్ లిమిటెడ్ అనే బ్రోకర్ కంపెనీతో కుమ్మక్కై హెచ్‌సీయూ భూములు అమ్మాలని చూశారని ఆరోపించారు. నెక్స్ట్ ఎపిసోడ్‌లో ఆ బీజేపీ ఎంపీ పేరు బయట పెడతానని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి ట్రస్ట్ ఇన్వెస్ట్‌మెంట్ అనే కంపెనీకి రూ.170 కోట్లు లంచం ఇచ్చారని, రేవంత్ రెడ్డి ఆర్బీఐ గైడ్‌లైన్స్‌ని కూడా తుంగలో తొక్కారని కేటీఆర్ ఆరోపించారు.



# గచ్చిబౌలి భూముల్లో గోల్‌మాల్..
# పదివేల కోట్ల కుంభకోణం

**మొదటిపేజి తరువాయి**

కాంగ్రెస్ ప్రభుత్వం ఉల్లంఘించింది. రేవంత్ రెడ్డి సర్కార్ కొత్త గోల్‌మాల్‌కు తెర తీసింది.

15 నెలల కాంగ్రెస్ ప్రభుత్వంలో 3D మంత్రాను పెట్టుకున్నారు. HCUలో పర్యావరణ విధ్వంసం, హననం జరుగుతోంది. ఐఎంజీ కుంభకోణంపై ఆనాడు 2014 వరకు ప్రభుత్వం, తర్వాత బీఆర్ఎస్ కొట్లాడింది. ఈ భూముల వెనుక రూ.10వేల కోట్ల కుంభకోణానికి తెరలేపారు. HCU చుట్టూ ఉన్న 400 ఎకరాలు అటవీ భూమి ఉంది. అది అటవీ భూమి అని సుప్రీంకోర్టు ఆదేశాలు స్పష్టంగా ఉన్నాయి. సుప్రీంకోర్టు ఆదేశాలు.. అన్ని రాష్ట్రాల హైకోర్టులకు ఇచ్చింది. 1980 ఫారెస్ట్ యాక్ట్ ప్రకారం అటవీ భూమి తాకట్టు పెట్టడానికి అమ్మేందుకు ప్రభుత్వానికి హక్కు ఉండదు.

పోడు యాక్ట్ ప్రకారం ఆది అటవీ భూమి అని రేవంత్ రెడ్డికి ముందే తెలుసు. భూమిని అమ్మడానికి ముఖ్యమంత్రి దగ్గరికి బీజేపీ ఎంపీ ఒక ట్రస్ట్ ఇన్వెస్ట్మెంట్ అడ్వైజర్ అనే కంపెనీ బ్రోకర్‌ను తెచ్చారు. ట్రస్ట్ ఇన్వెస్ట్మెంట్ అడ్వైజర్ సంస్త ద్వారా చట్టాలను, ఆర్‌బీఐ నిబంధనలను తుంగలో తొక్కారు. మ్యుటేషన్ కాలేదని ప్రభుత్వమే అంటుంది. TGIIC 400 ఎకరాలకు యజమాని కాదు. కేవలం ఒక GO ఆధారంగా TGIIC యజమాని అని ప్రభుత్వం చెబుతోంది. తనది కానీ భూమిని TGIIC తాకట్టు పెట్టే కుట్ర చేసింది.

**బ్రోకర్ ద్వారా కుమ్మక్కై లోన్..**

400 ఎకరాలకు యాజమాన్య పత్రాలు లేవు.. రిజిస్ట్రేషన్ పత్రాలు లేవు. 26.6.2024 GO54 ఒక్కటే ఉంది.. తప్ప ఏమీలేదు. 400 ఎకరాలకు కమిషన్ టైటిల్ కూడా లేదు. కంచెలో గజం విలువ 26900 వందలు ఉంది.. 400 ఎకరాలకు 5239 కోట్ల విలువ మాత్రమే. అక్కడ ఎకరాకు 75 కోట్లకు అమ్మడానికి రెవెన్యూ శాఖ GO విడుదల చేసింది. రూ.5239 కోట్ల విలువైన భూమిని 30,000 వేల కోట్లుగా చిత్రీకరించారు. ప్రభుత్వం.. బ్రోకర్ ద్వారా కుమ్మక్కై బ్యాంకులో లోన్ తెచ్చుకునే ప్రయత్నం చేస్తోంది. రూ.75 కోట్లు అని బ్యాంకుల దగ్గరకు పోయి.. 15కోట్లకు అమ్మే కుట్ర చేశారు. రూ.169 కోట్లు బ్రోకర్‌కు కమీషన్ ఇచ్చారు. కోకాపేటలో భూములను చూపించి 75 కోట్లు ఎకరా అని ప్రభుత్వమే ధర చూపించారు. ఐదు నెలల్లో వ్యాల్యువేషన్ రివైజ్ చేసి 52 కోట్లకు తగ్గించారు. మళ్ళీ మూడోసారి 42 కోట్లకు కుదించారు. రూ.30వేల కోట్లు అని మొదట చెప్పి 16వేల కోట్లకు తగ్గించారు. ఢిల్లీ బ్రోకర్‌కు తనకా పెట్టే ప్రయత్నం చేశారు' అని విమర్శలు చేశారు.

బీకర్ ట్రస్ట్ అండ్ ట్రస్ట్ ఇన్వెస్ట్మెంట్ అడ్వైజర్ సంస్థను ఏ బేసిస్ ప్రకారం ఎంపిక చేశారు?. బీజేపీ ఎంపీ చెప్పారని వడ్డీకి పావుచెరుగా అమ్మే కుట్ర చేశారు. నేను ఉరికే ఆరోపణలు చెయ్యడం లేదు.. దీన్ని వదిలిపెట్టను. RBI గవర్నర్, సెబీ, SFIO, సెంట్రల్ విజిలెన్స్, CBI, మా పార్టీ తరపున ఫిర్యాదు చేయబోతున్నాం. బీజేపీ ఎంపీ పేరు తర్వాత ఎపిసోడ్‌లో బయటపెడతాం. 10 వేల కోట్లకు ప్రభుత్వానిది కానీ భూమిపై ICICI బ్యాంకు లోన్ ఇచ్చారు.

**కేంద్రం స్పందించాలి..**

భూమిని ఫీల్డ్ పై చూడకుండా ICICI బ్యాంక్ ఇచ్చింది. 10వేల కోట్లు ఎక్కడికి పోయాయో ఎవరికి తెలియదు. రైతుభరోసా అన్నారు అది ఇవ్వలేదు. నేను రాసిన లేఖలపై కేంద్రం స్పందించకపోతే ఊరుకోం. ప్రధాన మంత్రి, కేంద్ర ఆర్థిక మంత్రికి తెలియకుండా జరిగింది అనుకుంటున్నా. కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే.. వెంటనే విచారణ మొదలు పెట్టాలి.



సెబీ, సెంట్రల్ విజిలెన్స్, CBI విచారణ మొదలు పెట్టాలి. భూమిని చూడకుండా 10వేల కోట్లు లోన్ బ్యాంకు ఎలా ఇస్తుంది. HMDA భూములు 60వేల కోట్లు అమ్మడానికి ప్లాన్ చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం స్పందించకపోతే కోర్టుకు వెళ్తాం. అవసరం అయితే ప్రధాని కలుస్తాం.. లోక్ సభలో లేవనెత్తుతాం' అని కామెంట్స్ చేశారు.

# కేటీఆర్.. దమ్ముంటే ఎంపీ పేరు బయటపెట్టు..

**హైదరాబాద్ ఏప్రిల్ 11(ప్రజాక్షేత్రం):**

హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన ఆరోపణలపై నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ హాట్ కామెంట్స్ చేశారు. కేటీఆర్‌కు దమ్ముంటే ఆ బీజేపీ ఎంపీ ఎవరో పేరు చెప్పాలని డిమాండ్ చేశారు. బాధ్యతాయుతమైన ప్రతిపక్షంలో ఉంటి అవినీతికి సంబంధించిన విషయాలు తెలిసి కూడా పేర్లు ఎందుకు బయటపెట్టడం లేదని ప్రశ్నించారు. ఇవాళ హైదరాబాద్‌లోని బీజేపీ స్టేట్ ఆఫీస్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. తప్పులన్నీ కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి చేసి ఆరోపణలు మాత్రం బీజేపీపై వేస్తున్నారని మండిపడ్డారు. ఐసీఐసీఐ నుంచి రుణాలు తీసుకుంటే ముందు ఆ బ్యాంక్‌పై విచారణ జరగాలన్నారు. ఇదివరకే హెచ్‌సీయూకు ఇచ్చిన భూములపై అప్పు ఎలా తెస్తారని నిలదీశారు. ఈ విషయంలో కచ్చితంగా విచారణ జరగాలన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ భూములు యూనివర్సిటీ పేరున చేస్తే ఈ అంశం ముగిసిపోతుందన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి కేసీఆర్ ఆ పని చేయలేదని, హెచ్‌సీయూ భూములపై కేటీఆర్, కవితకు మాట్లాడే నైతిక అర్హత లేదన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో అసత్యాల, అబద్ధాల ప్రభుత్వం నడుస్తోందని అర్వింద్ విమర్శించారు. ఈ ప్రభుత్వానికి ఆర్థిక క్రమశిక్షణ లేదని, పరిపాలన జీరో అని దుయ్యబట్టారు. ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చడం లేదని, వాటిని నెరవేర్చాలన్న తపన కూడా ఈ ప్రభుత్వానికి లేదన్నారు. ఏడాదిన్నర పాలనలో ప్రజల దృష్టిని డైవర్ట్ చేసేందుకు హైడ్రా, పుష్ప, కుల గణన, హెచ్‌సీయూ మీద పడ్డారు తప్పితే హామీలను అమలు చేయాలనే ప్రయత్నం లేదని విమర్శించారు. కేసీఆర్ చేసిన అప్పులపై రేవంత్‌రెడ్డి మాట్లాడినంత మరెవరూ మాట్లాడలేదని, లక్షల కోట్ల అప్పు ఉందని తెలిసినా ఎందుకు అమలుకాని వాగ్దాలు ఇచ్చారని నిలదీశారు. ప్రగతిభవన్‌లో లంకెబిందెలు ఉండవని, ఫామ్‌హౌస్‌లో ఉంటాయని, దమ్ముంటే అక్కడికి పోవాలని సీఎంకు సవాల్ విసిరారు. నాలుగు పుస్తకాలు చదివినా మీకే ఇంత తెలివి ఉంటే 80 వేల పుస్తకాలు చదివిన కేసీఆర్‌కు లంకె బిందెలు ఎక్కడ పెట్టుకోవాలో తెలియదా అని ప్రశ్నించారు.

కేసీఆర్ పక్కన ఉన్న దొంగలే ఇప్పుడు రేవంత్‌రెడ్డి పక్కన ఉన్నారని అర్వింద్ ఆరోపించారు. కమీషన్లు మింగుడు తప్ప మంత్రులు ఏమి చేయడం లేదని దుయ్యబట్టారు. ప్రభుత్వ తీరు ఇలా ఉంటే ప్రతిపక్షం ఫామ్‌హౌస్‌లో పడుకుందని విమర్శించారు. ప్రజలు ఇంకా ఇబ్బందులు పడాలని.. అప్పుడు బయటకు వస్తానని కేసీఆర్ అనుకుంటున్నారని, కానీ ఇది దొర మనస్తత్వం అని అన్నారు. కేసీఆర్, రేవంత్‌రెడ్డి గజదొంగ గంగన్న, రంగన్నలా తయారయ్యారని సెటైర్ వేశారు. కేసీఆర్ వ్యవస్థలను విధ్వంసం చేస్తే, రేవంత్‌రెడ్డి అందరని భయపెట్టి వసూలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. బీజేపీని తెలంగాణలో అడుగుపెట్టనివ్వమన్న రేవంత్‌రెడ్డి విమర్శిస్తుంటే మరో వైపు మంత్రులు మోడీ చేసిన పనులను ప్రశంసిస్తున్నారన్నారు. పవన్ కల్యాణపై మాట్లాడే అర్హత కవితకు ఉన్నదా..? అని ప్రశ్నించారు.

# శ్రీధర్ బాబు సీఎం పదవికి అర్హుడే..
# కానీ తెలివే లేదు

- **కొత్త సిఎంగా అందుకు మంత్రి శ్రీధర్ బాబు అర్హుడు**
- **ఆయనకు అక్రమ వసూళ్లు అలవాటు లేదు**
- **అందుకే అధిష్ఠానం వెనుకడుగు**
- **నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్**

**హైదరాబాద్ ఏప్రిల్ 11(ప్రజాక్షేత్రం):**

తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మార్చాలని కాంగ్రెస్ హైకమాండ్ ఆలోచిస్తోందని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. శుక్రవారం అర్వింద్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణ కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రి అయ్యే అన్ని అర్హతలు మంత్రి శ్రీధర్ బాబుకు ఉన్నాయని హాట్ కామెంట్స్ చేశారు. పార్టీలోని కొందరు నేతల్లాగా శ్రీధర్ బాబుకు అక్రమ వసూళ్లు చేయడం చేత కాదని.. అందుకే ఆ పార్టీ అధిష్టానం వెనకడుగు వేస్తోందని వ్యాఖ్యానించారు. అక్రమ వసూళ్లకు పాల్పడటం, అధిష్టానానికి మూటలు పంపించడం శ్రీధర్ బాబుకు కూడా తెలిసి ఉంటే.. ఆయనే సీఎం అయ్యేవాడని అన్నారు.

**రేవంత్ జోకర్ అని తేలిపోయింది**

ఎన్నికల ముందు ప్రజలు రేవంత్ రెడ్డిని తురుంఖాన్ అనుకున్నారని.. కానీ ఆయన జోకర్ అని సీఎం అయ్యాకే తేలిపోయిందని అరవింద్ విమర్శించారు. రాష్ట్రంలో బీజేపీకి సీఎం రేవంత్‌రెడ్డి సహకారం ఉందన్నారు. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాకే బీజేపీ రాష్ట్రంలో బలపడిందని చెప్పారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం అనేది ఇక తమ పార్టీ నేతల చేతుల్లోనే ఉందని స్పష్టం చేశారు.





# తెలంగాణ ప్రజల దురదృష్టమే..

**హైదరాబాద్ ఏప్రిల్ 11(ప్రజాక్షేత్రం):**

మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్(Bandi Sanjay) నివాళ్లు అర్పించారు. ఈ మేరకు శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. 'మహాత్ములకు నివాళులు అర్పించడమంటే వారి జయంతి, వర్ధంతిలను ఘనంగా నిర్వహించుకోవడమే కాదు. వారి ఆశయాలను, ఆకాంక్షలను నెరవేర్చడమనే విషయాన్ని కాంగ్రెస్ పాలకులు గుర్తుంచుకోవాలి' అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. అణచివేతపై తిరుగుబాటుకు కేరాఫ్ అడ్రస్.. బడుగు, బలహీన వర్గాలకు కొండంత ధైర్యం.. మహాత్మా జ్యోతిరావు పూలే. ఏ సమాజమైతే చదువు పరంగా, ఆర్థికంగా ఎదుగుతుందో అప్పుడే ఆ సమాజం అభివృద్ధి చెందుతుందని ఆశించిడమే కాకుండా అందుకోసం చివరిదాకా కృషి చేసిన మహనీయుడు పూలే. ఛత్రపతి శివాజీ మహారాజ్‌ను అభిమానించే జ్యోతిరావు పూలె కుల వివక్షపై అలుపెరగని పోరాటం చేశారు. ఆరోజుల్లోనే వితంతు పునర్వివాహాలు జరపడంతోపాటు బాల్యవివాహాలకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారు. మహిళల చదువు కోసం నిరంతరం పాటుపడ్డారు.

''దీనబంధు'' అనే పత్రికను స్థాపించి బీదల, కార్మికుల సమస్యలను సమాజానికి తెలిసేలా చేశారు. అట్టడుగు వర్గాల్లో విజ్ఞానాన్ని నింపడానికి, పేదలను ఆదుకోవడానికి సర్వస్వం త్యాగం చేసిన మహోన్నతుడు జ్యోతిబా పూలె. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పూలెను గురువుగా ప్రకటించుకున్నారంటే ఆయన గొప్పదనం ఏంటో అర్థమవుతుంది. సతీమణి సావిత్రీబాయి పూలెతో కలిసి విద్యా ఉద్యమాన్ని ప్రారంభించి ఆనాడే ఏకంగా 52 పాఠశాలలను ప్రారంభించి వేలాది మంది పేదలకు అక్షర జ్ఞానాన్ని అందించిన మహనీయుడు జ్యోతిరావు పూలే. స్వాతంత్ర్యంరాని రోజుల్లోనే నిర్బంధాలను, అణిచివేతలను తట్టుకుంటూ అణగారిన వర్గాల ప్రజల జీవితాల్లో వెలుగులు తెచ్చేందుకు జ్యోతిరావు చేసిన కృషి చిరస్మరణీయం.

మన దురదృష్టమేమిటంటే.. జ్యోతిరావు పూలే ఆశయాలకు విరుద్ధంగా తెలంగాణలో పాలన(Congress Govt) సాగుతోంది. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ మిగులు రాష్ట్రంగా ఉంటే నాటి బీఆర్ఎస్, నేటి కాంగ్రెస్ పాలనా పుణ్యమా అని రాష్ట్రాన్ని నిండా అప్పుల్లో ముంచారు. ప్రజలు బిచ్చమెత్తుకునే దుస్థితికి తీసుకొచ్చారని బండి సంజయ్ విమర్శించారు..

# వర్క్ టూ ఓనర్ పథకం కొనసాగిస్తాం..

- **పంట నష్ట పోయిన ప్రతి రైతును ఆదుకుంటాం**
- **సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో రైతన్న నేతన్నలకే ప్రాధాన్యతలు**
- **33 వేల కోట్లు రైతు రుణమాఫీ చేశాం : మంత్రి తుమ్మల**

**హైదరాబాద్ ఏప్రిల్ 11(ప్రజాక్షేత్రం):**



రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటనలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతన్న, నేతన్నలే అగ్ర ప్రాధాన్యం అని స్పష్టం చేశారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం సంకల్పంతో పని చేస్తోందని, రైతన్నలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ఇప్పటికే అనేక నిర్ణయాలు తీసుకున్నామని ఆయన తెలిపారు. గత పదేళ్లలో రాష్ట్రాన్ని విధ్వంసం తాకినప్పటికీ, రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నామని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వం ఇప్పటికే 33 వేల కోట్ల రూపాయల రైతు రుణమాఫీని అమలు చేసినట్లు తెలిపారు. రైతుల భద్రత కోసం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా, ఈ సంవత్సరం జూన్ 2వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా నాణ్యమైన విత్తనాల పంపిణీ ప్రభుత్వమే చేపట్టనుందని వెల్లడించారు. రైతులు అనుమతి లేని కంపెనీల విత్తనాలు, లూజ్ విత్తనాలు తీసుకోకుండా, ప్రభుత్వం అందించే నాణ్యమైన విత్తనాలే వాడాలని సూచించారు. కల్తీ విత్తనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

చేనేత రంగం గుండె చప్పుడు ఆగకూడదని, నేతన్నల కన్నీరు తుడిచేలా ప్రభుత్వం అన్ని శాఖలకూ టెస్కో ద్వారా కొనుగోళ్లను తప్పనిసరి చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి అవసరమైన వస్త్రాలను చేనేత కార్మికుల వద్ద నుంచే కొనుగోలు చేస్తామని, ఈ విధంగా నేతన్నల ఆర్థిక స్థితిని మెరుగుపరచే ప్రయత్నాలు కొనసాగుతాయని చెప్పారు. వర్కర్ టు ఓనర్ పథకాన్ని కొనసాగించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు.

ఇక ఉపాధి అవకాశాల విషయానికి వస్తే, జీవనోపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లిన వారు తిరిగి తమ సొంత రాష్ట్రమైన తెలంగాణకు రావాలన్న ఉద్దేశంతో ఉద్యోగావకాశాలను మెరుగుపరిచే చర్యలు చేపడుతున్నట్లు మంత్రి చెప్పారు. రానున్న నాలుగేళ్లలో తెలంగాణను దేశంలో ప్రథమ స్థానంలో నిలబెట్టేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వమే ఖర్చుపెట్టే సొమ్ముతో కేంద్ర పథకాలు నడుస్తున్నాయన్నారు. అయినా కేంద్రమంతటా తమ ఫోటోలు పెట్టించుకుంటున్నారని, ప్రజల సొమ్ముతో ప్రజలకే మేలు చేయడం జరుగుతోందని తెలిపారు. ఈ పథకాలు ఎవరి వ్యక్తిగత సంపత్తి కాదని, ఇవి ప్రజల హక్కు అన్నారు.

పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఏ మాత్రం నిర్లక్ష్యం చేయదని స్పష్టం చేశారు. ఇప్పటికే పంట నష్టాన్ని అంచనా వేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఒక్కొక్క రైతు గుండెల్లో భరోసా నింపేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

# కార్మికుల సంక్షేమంలో రాజీలేదు

- **నేతన్నల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం**
- **వేములవాడ ఆలయానికి నిధుల కేటాయింపుతో ధార్మిక అభివృద్ధికి బాసట**
- **విద్య, పరిశ్రమల పరిరక్షణపై బీఆర్ఎస్‌పై మంత్రి ఘాటు విమర్శలు**

**హైదరాబాద్ ఏప్రిల్ 11(ప్రజాక్షేత్రం):**

మంత్రి శ్రీధర్ బాబు ఇవాళ రాజన్న సిరిసిల్ల జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నేతృత్వంలోని లక్ష్యాలను స్పష్టంగా వెల్లడించారు. సిరిసిల్లను నేతన్నలకి నిలయంగా అభివర్ణిస్తూ, రాష్ట్రంలో చేనేత కార్మికుల బతుకులకు ఉజ్వల భవిష్యత్ అందించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. దేశవ్యాప్తంగా చేనేత రంగానికి గుర్తింపు కల్పించేందుకు ప్రభుత్వం సంకల్పబద్ధంగా పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు.

వేములవాడ ఆలయం గురించి ప్రస్తావిస్తూ, ఇది దేశ నలుమూలల నుండి భక్తులు తరలి వచ్చే పవిత్ర క్షేత్రమని అన్నారు. ఇలాంటి ధార్మిక క్షేత్రాల అభివృద్ధి కోసం నిధులు విడుదల చేయడం ప్రభుత్వ ప్రథమ కర్తవ్యంగా తీసుకుంటోందన్నారు. గత ప్రభుత్వ హయాంలో వాగ్దానాలు చేసి కూడా ఒక్క రూపాయి కూడా ఆలయానికి మంజూరు చేయలేదని విమర్శించారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎలాంటి ప్రకటనలూ లేకుండానే బడ్జెట్‌లో నేరుగా వేములవాడ ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించిందని తెలిపారు.

పరిశ్రమల పరిరక్షణపై మంత్రి ఘాటుగా స్పందిస్తూ, పరిశ్రమల ఆధారంగా జీవనం సాగించే కార్మికులను ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత అన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని, రాజీలేని విధంగా ఆ దిశగా ముందుకు సాగుతున్నామని చెప్పారు.

విద్యా రంగంపై కూడా ఆయన తీవ్రమైన విమర్శలు చేశారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యను పూర్తిగా విస్మరించిందని, విద్యారంగం మునుపటి గొప్పతనాన్ని కోల్పోయిందని అన్నారు. అయితే శాతవాహన విశ్వవిద్యాలయాన్ని స్థాపించిన ఘనత మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వానికే చెందుతుందని గుర్తు చేశారు.

బీఆర్ఎస్ నాయకులపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తూ, అపనిందలు, తప్పుడు ప్రచారాలు చేయడం వారికి అలవాటైపోయిందని మంత్రి ఆరోపించారు. హైద్రాబాద్ యూనివర్సిటీ భూముల విషయాన్ని ప్రస్తావిస్తూ, నగర మధ్యలో ఏనుగులు తిరుగుతాయా అంటూ తప్పుడు ఆరోపణలు చేసి ప్రజల్లో భ్రమలు సృష్టించారని పేర్కొన్నారు. తమ ప్రభుత్వ ధ్యేయాలు చాలా స్పష్టంగా ఉన్నాయనీ, సాగునీరు, తాగునీరు, విద్య, వైద్యం, నేతన్న సంక్షేమం, ధార్మిక క్షేత్రాల అభివృద్ధి వంటి అంశాలపై కేంద్రీకరించి పాలన సాగిస్తామని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా పాలన సాగిస్తున్నామని తెలిపారు.

# అసెంబ్లీలో పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి..

**హైదరాబాద్ ఏప్రిల్ 11(ప్రజాక్షేత్రం):**

అసెంబ్లీలో మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేసే వరకు తమ పోరాటం కొనసాగుతుందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. కార్వాన్‌లో పూలే జయంతి వేడుకల్లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. నెక్లెస్ రోడ్డు పరిసరాల్లో పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ యోచనను స్వాగతిస్తున్నాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ట్యాంక్ బండ్‌పై కాసేపటి క్రితం విగ్రహ ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారని తెలిసింది. కానీ పూలే విగ్రహాన్ని అసెంబ్లీలో కూడా ఏర్పాటు చేయాలి. అసెంబ్లీలో పూలే విగ్రహం ఏర్పాటు చేసే వరకు పోరాటం కొనసాగుతుంది అని కవిత స్పష్టం చేశారు.

తెలంగాణ జాగృతి సామాజిక న్యాయం కోసం పోరాటం చేస్తున్న సంస్థ. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే దీక్ష చేసి అసెంబ్లీలో అంబేద్కర్ విగ్రహాన్ని సాధించుకున్నాం. అసెంబ్లీ పాస్ చేసిన బీసీ బిల్లులను కేంద్రం ఆమోదించేలా రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలి. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి. 42 శాతం రిజర్వేషన్ల సాధన యుద్ధం ఇక్కడ ఆగదు.. ఢిల్లీ వరకు వెళ్తుంది. కులగణన సరిగ్గా జరగలేదని అనేక మంది ఫిర్యాదులు చేశారు. తమ వివరాలు సేకరించలేదని లక్షలాది కుటుంబాలు చెబుతున్నాయి. కాబట్టి కులగణన వివరాలను గ్రామాల వారీగా బహిర్గతం చేయాలి. ఇవన్నీ న్యాయమైన డిమాండ్లు--- ప్రభుత్వం కచ్చితంగా పరిగణలోకి తీసుకోవాలి అని కవిత పేర్కొన్నారు.

# కవిత ప్రతిపాదన అభినందనీయం

- **ఆమె పోరాటానికి సీపీఐఎం మద్దతు**
- **రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**

**హైదరాబాద్ ఏప్రిల్ 11(ప్రజాక్షేత్రం):**

తెలంగాణ అసెంబ్లీ ఆవరణలో మహాత్మ జ్యోతి రావు పూలే విగ్రహం ఏర్పాటు కోసం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేస్తున్న పోరాటానికి సీపీఐఎం పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ విషయాన్ని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ తెలిపారు. పూలే విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు చేయాలన్న ఎమ్మెల్సీ కవిత ప్రతిపాదన అభినందనీయమన్నారు. తెలంగాణ జాగృతి, ఎమ్మెల్సీ కవిత పోరాటానికి పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. కుల అసమానతలను నిర్మూలించకుండా దేశం అభివృద్ధిలో ముందుకు వెళ్లదని తన అభిప్రాయాన్ని స్పష్టం చేశారు.



# టెక్స్ పోర్ట్ యూనిట్ ప్రారంభించిన తెలంగాణ మంత్రులు

**హైదరాబాద్ ఏప్రిల్ 11(ప్రజాక్షేత్రం):**


రాజన్న సిరిసిల్లా జిల్లాలో టెక్స్ పోర్ట్ యూనిట్ ప్రారంభం అయింది. టెక్స్ పోర్ట్ యూనిట్ ప్రారంభించారు తెలంగాణ రాష్ట్ర మంత్రులు తుమ్మల, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్. బారతదేశంలో మొట్ట మొదటిసారిగా సిరిసిల్లలో టెక్స్ పోర్ట్ యూనిట్ ప్రారంభం అయింది. తెలంగాణలో మహిళలకు ఉపాధి నిమిత్తం టెక్స్ పోర్ట్ యూనిట్ ప్రారంభించింది రాష్ట్ర ప్రభుత్వం.

ఈ మేరకు సుమారు 800 మంది మహిళలకి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు మంత్రులు తుమ్మల, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్. ఉద్యోగ శిక్షణనిచ్చి ట్రైనింగ్ సమయంలో రూ.1000 స్టైఫండ్ ఇవ్వనున్నారు. శిక్షణ అనంతరం సిరిసిల్లలోనే టెక్స్ పోర్ట్‌లో ఉద్యోగం లభించనుంది.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్

**ఖమ్మం,ఏప్రిల్ 11(ప్రజాక్షేత్రం):**

ఖమ్మం జిల్లా, ముదిగొండ మండల పరిధిలోని గోకినపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు,డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర బోనస్ పొందాలని అన్నారు. సన్నలతో పాటు దొడ్డు ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒక్కొకటి అమలు చేస్తుందని అన్నారు.అలాగే సన్న రకం పండించిన రైతులకు రూ.500/ బోనస్ ఇస్తున్నామని,రైతులు దళారులకు వద్దు అమ్మి మోసపోవద్దని,ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్మి గిట్టుబాటు ధర పోందాలని ఈ సందర్భంగా వారు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఓబిసి సెల్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు,సామినేని వెంకటయ్య, పసుపులేటి దేవెందర్,వినోద్,మీగడ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## అమ్మపేట రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేసిన తహశీల్దార్


**ఖమ్మం,ఏప్రిల్ 11(ప్రజాక్షేత్రం):**ధాన్యం వ్యవహారంలో రైస్ మిల్లర్లు అవకతవకలకు పాల్పడుతున్నట్లు గత కొంతకాలంగా ముదిగొండ మండలంలో పెద్దమొత్తంలో ఆరోపణలు వినిపిస్తున్నాయి.అందులో భాగంగా ముదిగొండ మండల పరిధిలోని అమ్మపేట రైస్ మిల్లును శుక్రవారం తహసీల్దార్ సునీతా ఎలిజబెత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రైస్ మిల్ లోని రికార్డులు ,ధాన్యం బస్తాలను పరిశీలించారు.జిల్లా కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ నుండి వచ్చిన ఆదేశాల మేరకు ఆకస్మిక తనిఖీ నిర్వహించడం జరుగుతుందని రికార్డులలో అవకతవకలకు పాల్పడితే రైస్ మిల్లు పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



## దేశాభివృద్ధిలో బ్రహ్మకుమారీల పాత్ర ప్రశంసనీయం


- రాజయోగ మెడిటేషన్‌తో మానసిక ప్రశాంతత
- దాదీ రతన్ మోహినీ మృతిపట్ల ఘన నివాళులు

**అక్కయ్యపాలెం, ఏప్రిల్11(ప్రజాక్షేత్రం):**ప్రపంచ వ్యాప్తంగా సమాజాభివృద్ధి కోసం ప్రజాపిత బ్రహ్మకుమారీస్ అందిస్తున్న సేవలు అత్యంత ప్రశంసనీయమని ఏపీ ఈపీడీసీఎల్ విశ్రాంత ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బి.రమేష్ ప్రసాద్ కొనియాడారు.ఇక్కడ బాలయ్య శాస్త్రి లేవుట్ వద్ద ఉన్న సింధూర గెస్ట్ హౌస్‌లో జర్నలిస్టులకు వత్తిడిని అధిగమించేందుకు బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో ప్రత్యేక సెమినార్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రమేష్ ప్రసాద్ మాట్లాడుతూ సమాజం కోసం బ్రహ్మకుమారీస్ నిరంతరం అనేక ఆధ్యాత్మిక,సేవా కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు.ఇక జర్నలిస్టులకు ఇటువంటి సెమినార్లు నిర్వహించడం ఎంతో ఉపయుక్తమన్నారు. కొవిడ్‌లో సైతం వారు అందించిన మానసిక స్థైర్యం ఎంతో మందికి స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు.గౌరవ అతిధిగా హాజరైన మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో భాగంగా ఎంతో కొంత మందికి తగిన సాయం చేయాలన్నారు. మనిషి ఉన్నంతవరకే అంతా నాది అని భావిస్తారని, కానీ ఎప్పుడు ఎవరు ఏలా ఉంటారన్నది ఏ ఒక్కరూ చెప్పలేరన్నారు.విశాఖలో బ్రహ్మకుమారీస్ ఎంతో మందికి తమ శక్తిమేరకు ఆధ్యాత్మిక భక్తిభావాలు పెంపోందించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు,జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి తమ వంతు కృషి చేస్తునే ఉన్నామన్నారు.ఇక ప్రభుత్వ పరంగా కూడా వారికి పలు సంక్షేమ కార్యక్రమాలు అందే విధంగా తమ ప్రయత్నాలు నిరంతరం జరుగుతూనే ఉంటాయన్నారు.కార్యక్రమ నిర్వాహకురాలు బికె రామేశ్వరి మాట్లాడుతూ జర్నలిస్టులు ఆహోరాత్రులు సమాజం కోసం కష్టపడి పనిచేస్తున్నారన్నారు. అయితే ఒక వైపు వృత్తిధర్మం పాటిస్తూనే మరో వైపు తమ కుటుంబాలను అధిగమించాలంటే అందుకు ఆధ్యాత్మిక భక్తిభావంతో పాటు, మానసిక ప్రశాంతత ఎంతో అవసరమన్నారు. రాజయోగ మెడిటేషన్ ద్వారా జర్నలిస్టులు వత్తిడిని అధిగమించవచ్చునన్నారు. తాము నిరంతరం మెడిటేషన్‌కు సంబంధించిన తరగుతులను అన్ని వర్గాలకు వివరించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ప్రముఖ కోరియోగ్రాఫర్, సీనియర్ పాత్రికేయులు ఆర్. నాగరాజు పట్నాయక్ స్వాగతం పలికిన ఈ కార్యక్రమంలో శాంతి నగర్ శాఖ నిర్వాహకురాలు లలితతో పాటు, పెద్ద ఎత్తున జర్నలిస్టులు, బ్రహ్మకుమారీస్ పాల్గొన్నారు. దాదీ రతన్ మోహినీకి ఘణ నివాళులు బ్రహ్మకుమారీస్ గ్లోబల్ సెంటర్ల చీఫ్ అడ్మినిస్ట్రేటీవ్ హెడ్ దాదీ రతన్ మోహినీ మృతి అత్యంత విచారకరమని అతిధులంతా సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దాదీ చిత్రపటం వద్ద దీపాలు, కొవ్వొత్తులు వెలిగించి వీరంతా ఘన నివాళులు అర్పించారు. సమాజానికి శాంతి, మానవతా విలువలతో పాటు ఆధ్యాత్మిక ఔన్యత్యాన్ని చాటిచెప్పిన రతన్ మోహీనీ ఎంతో మందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తారన్నారు.



## ఆగిరిపల్లి ముఖ్యమంత్రి పర్యటనలో పాల్గొనడానికి వెళ్లిన ఎమ్మెల్యే రోషన్ కుమార్.

**ఏలూరు జిల్లా,ఏప్రిల్ 11 (ప్రజాక్షేత్రం):**విజయవాడ లో అగిరిపల్లి ముఖ్యమంత్రి పర్యటన భాగంగా ఎమ్మెల్యే రోషన్ కుమార్,ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్‌కుమార్ యాదవ్ పర్యటనలో పాల్గొనడానికి పర్యటన స్థలానికి కూటమి నాయకులతో వెళ్లారు.



# ఇందిరమ్మ ప్రభుత్వంలో భూ హక్కుల కోసం చారిత్రాత్మక అడుగులు

- భూభారతి చట్టంతో పేదలకు భూమిపై సంపూర్ణ హక్కులు
- ఇందిరమ్మ ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రజా సంక్షేమం వైపు దూసుకెళ్తోంది
- సీతారామ కాలువ, పోడు భూముల సమస్యలు త్వరలో పరిష్కారం : మంత్రి పొంగులేటి



**హైదరాబాద్ ఏప్రిల్ 10(ప్రజాక్షేత్రం):**

రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటనలో మాట్లాడుతూ, ఇందిరమ్మ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అంకితమై పనిచేస్తోందని పేర్కొన్నారు. ప్రగతి భవన్‌ను జ్యోతి రావు పూలే భవనంగా మార్చిన ఘనత కూడా ఈ ప్రభుత్వానిదేనని అన్నారు. ఇది ప్రజలకు గౌరవం ఇచ్చే ముఖ్యమైన చిహ్నంగా నిలుస్తుందన్నారు.

గత ప్రభుత్వ హయాంలో ధరణిలో చోటుచేసుకున్న అవకతవకలన్నీ సరి చేయడం కోసం కొత్త భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని తెలిపారు. ఈ చట్టాన్ని తీసుకురావడమే కాకుండా, మూడు నెలలు కూడా పూర్తవకముందే దానికి సంబంధించిన విధానాలు రూపొందించడంలో ప్రభుత్వం చూపిన వేగాన్ని మంత్రి వివరించారు. అంబేడ్కర్ జయంతి రోజున శిల్పారామంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా భూభారతి చట్టాన్ని ప్రజలకు అంకితం చేయనున్నట్లు వెల్లడించారు.

పేదవారు సంపాదించిన భూమిపై సంపూర్ణ హక్కులు కల్పించేలా ఈ చట్టాన్ని రూపొందించామని, ఇది చరిత్రలో నిలిచిపోతుందని ఆయన చెప్పారు. గత పదేళ్లలో అనేక భూసంబంధిత ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజల అవసరాల్ని దృష్టిలో పెట్టుకొని ఈ చట్టం రూపొందించబడిందని పేర్కొన్నారు. ఒక్క గజం భూమికి కూడా భద్రత కల్పించేలా భూభారతిలో ఏర్పాట్లు చేసినట్టు చెప్పారు.

గత ప్రభుత్వ హయాంలో 8.19 లక్షల కోట్లు అప్పు చేసి, నాయకులు ఫామ్ హౌస్‌లలో విశ్రాంతి తీసుకున్నారని విమర్శించారు. మరోవైపు, కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ఆర్థిక ఒత్తిళ్ల మధ్య ఉన్నప్పటికీ, ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో అమలు చేస్తున్నారని కొనియాడారు.



## టిడిపి కార్యాలయంలో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి

**విశాఖపట్నం,ఏప్రిల్ 11(ప్రజాక్షేత్రం):** మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా శుక్రవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి రాష్ట్ర కోఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్,జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా బాబ్జి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు జ్యోతిరావు పూలే ఆదర్శంగా తీసుకొని పనిచేయాలని అన్నారు.ఆయన చేసిన సేవలు మరువలేనివి అని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ వైద్య సేవ చైర్మన్ దక్షిణ నియోజకవర్గ ఇన్చార్జ్ సీతం రాజు సుధాకర్, పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు తమ్మిన విజయ్ కుమార్,ప్రధాన కార్య దర్శి అన సూరి మధు,రాజమండ్రి నారాయణ,కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు,కోట నరేష్, విల్లూరి చక్రవర్తి,గొల్లంగి ఆనందబాబు,కోయిలడ వెంకటేష్,కేదారి లక్ష్మి, బోడ్డేపల్లి లలిత,మహమ్మద్ గౌస్,త్రినాధ్,సనపల కిర్తి,రవి శంకర్ మధు,సారి పల్లి మహేష్,ఉరుకూటి గణేష్, అబ్దుల్ అనీఫ్,ఉరుకూటి పైడి రాజు తదితరులు పాల్గొన్నారు.

## మాచర్ల గ్రామంలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలు

**గద్వాల,ఏప్రిల్ 11(ప్రజాక్షేత్రం):**

తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి నర్సింలు ఆధ్వర్యంలో మాచర్ల గ్రామంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సంస్కరణ మానత్వానికి ఆయన చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య పారమైన కృషి గౌరవించుకోవడానికి ప్రతి సంవత్సరము ఆయన జయంతిని జరుపుకుంటున్నారు.కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడాడు మరియు మహిళా విద్యకు మద్దతు ఇచ్చాడు. 19వ శతాబ్దం భారతదేశ అణిచివేత సామాజిక నిర్మాణాన్ని సవాళ్లు చేయడానికి తన జీవితాన్ని అంకితం చేసిన ఒక సా మాజిక సంస్కర్త,తత్వవేత్త అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జి వెంకటస్వామి గౌడ్,రామన్ గౌడ్,గట్టు మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఏసన్న,డీలర్ ప్రభుదాస్, గద్వాల్ నాగప్ప, సుందర్ రాజు,వీరేష్,ఆనందు, శాఖ చంద్రాయ,తిప్పయ్య లోకేష్,జమ్ములయ్య, జయప్ప సుందర్ రాజ్,ప్రజా సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## భూకంపం సంభవిస్తుందని వచ్చే వదంతులను నమ్మవద్దు

**గోదావరిఖని ఏసీబీ మడత రమేష్.**




**గోదావరిఖని,పెద్దపల్లి ఏప్రిల్11(ప్రజాక్షేత్రం):**రామగుండం పారిశ్రామిక ప్రాంతం తోపాటు తెలంగాణలో వివిధ ప్రాంతాల్లో భూకంపం సంభవిస్తుందంటూ సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న వదంతులను ఎవరు నమ్మవద్దని గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ సూచించారు.పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ఏసీపి కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.వాట్సప్,ఫేస్ బుక్ వంటి సోషల్ మీడియాల్లో గోదావరిఖని లో భూకంపం పై వైరల్ అవుతున్న మెసేజ్ ఫేక్ అని ఆయన చెప్పారు. ప్రకృతి విపత్తులపై ముందస్తు సమాచారం ఉంటే ప్రభుత్వం సంబంధిత శాఖలతోపాటు పోలీస్ వ్యవస్థను అలర్ట్ చేస్తుందన్నారు.భూకంపంపై ఇప్పటి వరకు పోలీస్ శాఖకు ఎలాంటి సమాచారం లేదని ప్రజలు భయబ్రాంతులకు గురికావాల్సిన అవసరం లేదన్నారు.ఎర్త్ కేక్ పై సంబంధిత శాఖ ఎప్పటికప్పుడు పరిశోధనలు చేస్తుంటుందని ముందస్తు సమాచారం ఉంటే ప్రభుత్వానికి తెలియజేస్తుందన్నారు.భూకంప తీవ్రత,సంభవించే తీరును ఎవరు గుర్తించలేరని కొన్ని ఫేక్ సంస్థలు ఈ మెసేజ్ ను వైరల్ చేస్తుందన్నారు.భూకంప వదంతులపై ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. భూకంపాలు,ప్రకృతి విపత్తులపై గుర్తింపు,ప్రభుత్వ రంగ సంస్థలు ఇచ్చే సమాచారాన్ని మాత్రమే స్వీకరించాలని ప్రైవేట్ సంస్థలు పెట్టే పోస్టులను నమ్మవద్దని ఏసీపీ మడత రమేష్ విజ్ఞప్తి చేశారు.

## విద్య ప్రాముఖ్యతను చాటి చెప్పిన మహనీయులు మహాత్మ జ్యోతిబా పూలే

- పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.
- సామాజిక అసమానతనలు తొలగించడమే పూలే ఆశయం.
- జ్యోతిభా పూలె స్ఫూర్తి తో మెరుగైన విద్య అందించేందుకు పటిష్ట చర్యలు.
- ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరాలి.
- కుల వివక్ష నిర్మూలనతో నవ సమాజ నిర్మాణం సాధ్యం.
- మహాత్మ జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్.

**పెద్దపల్లి బ్యూరో,ఏప్రిల్11(ప్రజాక్షేత్రం):**చదువుతోనే జీవితంలో మార్పు సాధ్యమని విద్య ప్రాముఖ్యతను చాటి చెప్పిన మహనీయులు మహాత్మా జ్యోతిబా పూలే అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ మహాత్మ జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణు లతో కలిసి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి,జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ గతంలో వర్ణ వ్యవస్థ,కుల వ్యవస్థ కారణంగా దళితులు,బడుగు బలహీన వర్గాల పట్ల తీవ్ర వివక్షతకు గురయ్యేవారని అన్నారు.1827 లో మహిళలను సమానంగా చూడటం అనే ఆలోచన కూడా చాలా కష్టమని,అటువంటి పరిస్థితుల్లో మహిళల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయులు పూలే అని కలెక్టర్ అన్నారు.సామాజిక సమానత్వం సాధన కోసం జ్యోతి బా పూలే అప్పటి సమాజంలో పోరాటం చేశారని,ఆ స్ఫూర్తి మనమంతా తీసుకోవాలని, సామాజిక అసమానతలు దూరమయ్యేందుకు మన వంతు కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.బాలికల విద్యపై పూలే దంపతులు చిత్తశుద్ధి తో పనిచేశారని,స్త్రీలు విద్యా వంతులు కావాలని ఆకాంక్షించారని తెలిపారు.అట్టడుగు బడుగు బలహీన వర్గాలకు మంచి విద్య అందించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని,ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన,యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాల ఏర్పాటు,బీసీ స్టడీ సర్కిల్,ఎస్సి స్టడీ సర్కిల్ ద్వారా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు ఉచిత శిక్షణ అందించడం వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.ఒక రాత్రిలో అనూహ్యమైన మార్పులు రానప్పటికి ప్రభుత్వ విద్యా వ్యవస్థలో నిదానంగా స్పష్టమైన మార్పు కనిపిస్తుందని, మెరుగైన విద్యాబోధన అందించేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. మహనీయుల జయంతి ఉత్సవాలలో వచ్చిన వక్తలు అడిగిన వివిధ అంశాలను అధికారులు సంపూర్ణంగా వివరించాలని,మహనీయుల ఆశయాల సాధన కోసం,సమాజంలోని వివిధ వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను చివరి అర్హుల వరకు అందే విధంగా ప్రభుత్వ అధికారులు,ఉద్యోగులు చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారి జే.రంగా రెడ్డి,కలెక్టరేట్ సి విభాగం పర్యవేక్షకుడు ప్రకాశ్,జిల్లా టీఎన్జీవో అధ్యక్షుడు బొంకూరి శంకర్,బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఎన్. శంకర్,వివిధ ప్రజా ప్రతినిధులు,జిల్లా అధికారులు,ఉద్యోగులు,అన్ని వర్గాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## చిన్న మంగళారం గ్రామంలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**మొయినాబాద్,ఏప్రిల్ 11 (ప్రజాక్షేత్రం):**

మండల పరిధిలోని చిన్నమంగళారం గ్రామంలో అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు గన్నేపాగ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి మొండి విజయ్,సంయుక్త కార్యదర్శి గన్నేపాగ శేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గడ్డమీది విష్ణు గౌడ్,గన్నేపాగ నర్సింగ్ రావు,ఆవిషిపెట్ అంజనేయులు గౌడ్ మాట్లాడుతతు మహత్మా జ్యోతిరావు పూలే భారతీయ సామాజిక కార్యకర్త,ఆలోచనపరుడు,కులవ్యతిరేక సంఘ సంస్కర్త, పూలే అంటరానితనం నిర్మూలన కోసం అలుపెరుగని పోరాటం చేశారు. మహిళలు అణగారిన కులాల ప్రజలలో విద్యావ్యాప్తికి తన కృషిని కొనసాగించాడు.పూలే తన భార్య సావిత్రి భాయి పూలెతోకలిసి 1848 లో పూనేలో బాలికల కోసం మొట్ట మొదటి పాఠశాలను ప్రారంభించారని గుర్తు చేశారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలోగ్రామ నాయకులు నాగులపల్లి రాములు,నడిమింటి రాములు,ముటుపూరి వెంకటేష్,బట్టు రాంచందర్,మంగలి ప్రభు,బొర్ర రాజు,గన్నేపాగ కృష్ణ,నడిమింటి రత్నం, గడ్డమీది యాదగిరి గౌడ్,గన్నేపాగ రాజు,మునుగాల రాజా,మునగాల చిన్న తదితరులు పాల్గొన్నారు.



# చరిత్ర తెలుసుకోకపోతే చరిత్ర సృష్టించలేం.

- అణగారిన వర్గాల కోసం ఆలోచన చేసిన పూలే.
- చర్చించకపోతే బానిసత్వంలోనే మన బతుకులు.
- ప్రజాపాలన అంటూ మహనీయుల మాసంలో పోలీస్ యాక్ట్‌లా.
- రాజ్యాంగం తెలువకుండా ఆంక్షల పాలన చేస్తుండ్లు.
- మహనీయుల ఆలోచన విధానం అర్థమయ్యే వరకు మా పోరాటం.
- దీక్షాపరులు గ్రామగ్రామాల మహనీయుల చరిత్రను చాటి చెప్పాలే.
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్.

**మంథని,పెద్దపల్లి,ఏప్రిల్ 11(ప్రజాక్షేత్రం):** అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం ఆనాడు జీవితాలు, ప్రాణాలు త్యాగం చేసిన మహనీయుల చరిత్రను తెలుసుకోకపోతే చరిత్ర సృష్టించలేమనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు.సామాజిక సాంఘీక విప్లవకారుడు జ్యోతీరావు పూలే జయంతి సందర్భంగా మంథని పట్టణంలో పూలే విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం మహనీయుల దీక్షను స్థానిక నాయకులతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల చరిత్రను ఇంకా తెలుసుకోవడంతో పాటు సమాజానికి కూడా తెలియజేసేలా మహనీయుల స్ఫూర్తి దీక్షను తీసుకున్నానన్నారు.మహనీయుల స్ఫూర్తి దీక్షను ఈ నెల 14న అంబేద్కర్ జయంతి వరకు కొనసాగిస్తామని,ఈ దీక్ష సందర్భంగా ప్రత్యేక డ్రెస్ కోడ్‌లోనే ఉంటూ ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు.గత ఏడాది 15మందితో ప్రారంభమైన దీక్ష ఈసారి రెట్టింపు స్థాయిలో దీక్షాపరులు దీక్ష చేపట్టారని,వచ్చే ఏడాదికి మరింతగా పెరుగుతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.దేశంలో అక్షర జ్ఞానానికి దూరంగా ఉంచబడిన బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ సమాజానికి విద్యాదానం చేసిన గొప్ప వ్యక్తి మహాత్మా పూలే అని వివరించారు.తన తుది శ్వాస విడిచే వరకు అణగారిన వర్గాల కోసమే ఆలోచన చేశాడని,చివరకు తనకు పిల్లలు వద్దని,దేశంలోని పిల్లలందరూ తన పిల్లలని బావించి తన బార్య సావిత్రీబాయికి పిల్లలు పుట్టకుండా పసరు మందు తాగించిన గొప్ప మహనీయుడని కొనియాడారు.అట్టడుగు వర్గాల కోసం పూలే తన కుటుంబాన్ని త్యాగం చేస్తే డాక్టర్ బీఆర్.అంబేద్కర్ తన కుమారుడు చనిపోయాడని తెలిసినా సమాజం కోసం వాదించాడని,అలాంటి మహనీయుల త్యాగాలను తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్,చాకలి ఐలమ్మ,కోమురం బీం,జగ్జీవన్‌రాం లాంటి మహనీయుల చరిత్రను తెలుసుకుని చర్చించుకోకపోతే ఇంకా బానిసత్వంలోనే మన బతుకులు ఉంటాయని,బహుజన బిడ్డలకు ఎలాంటి అవకాశాలు రావని ఆయన అన్నారు.మంథని నియోజకవర్గంలో ఇంకా పందులు కూడా ఉండలేని గుడిసెల్లో పేదలు ఉంటున్నారంటే అందుకు కారణం ఇక్కడి పాలకులేనని,తనలాంటి వారు బంగ్లాల్లో ఉన్నా ఇంకా 99శాతం పేదలు పూరిగుడిసెల్లోనే ఉండటానికి వారే కారణమని ఆయన అన్నారు.మహనీయులను మనం అర్థం చేసుకోకపోవడం,పాలకుల పరిపాలనను తెలుసుకోకపోవడం మూలంగానే అనర్థాలు చోటు చేసుకుంటున్నాయని అన్నారు.ఈ మట్టిలో పుట్టిన ప్రతి వ్యక్తికి ఓటు ఉండాలని గొప్పగా ఆలోచన చేసిన అంబేద్కర్ ప్రతి ఒక్కరు ఓటు హక్కు కల్పించినా ప్రయోజనం లేకుండా పోయిందని,ఎన్నికలు వస్తే నోట్ల సంచులతో వచ్చి ఓట్లు దండుకుని పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆనాడు తెలంగాణ కోసం కేసీఆర్ పోరాటం మొదలు పెట్టి రాష్ట్రాన్ని ఎలా



సాధించుకున్నారో అదే తరహాలో నియోజకవర్గంలో చరిత్రను సృష్టించే చరిత్రకారులు తయారు కావాలన్నారు.ఈనాడు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ పాలన,ప్రజాపాలన అంటూ మహనీయుల మాసంలో పోలీస్‌యాక్ట్‌ను అమలు చేస్తోందన్నారు.మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాల్సి ఉండగా ఉత్సవాలను జరుపుకోకుండా అణిచివేసేలా ప్రయత్నాలు చేస్తోందన్నారు.ఆనాడు పోలీసులు కేసులు పెడుతున్నారని స్థానిక ఎమ్మెల్యే అనేక ఆరోపణలు చేశారని,గంజాయి పెట్టించే కుట్రలు చేస్తేనే పోలీసులు కేసు పెట్టారనే విషయాన్ని గుర్తించాలన్నారు.కానీ ఈనాడు తమ ఆకలి,హక్కుల కోసం శాంతి యుతంగా రోడ్లపైకి వచ్చి మాట్లాడితేనే కేసులు పెడుతున్నారని ఆయన అన్నారు.రాజ్యాంగం చేతిలో పట్టుకుని దేశమంతా తిరుగుతున్న రాహుల్ గాంధీ అసలు రాజ్యాంగంలో ఏం ఉందో చెప్పడం లేదని,ఇక్కడ మాత్రం స్థానిక ఎమ్మెల్యే రాజ్యాంగం అనుసరించకుండా తమపై కేసులు పెట్టిస్తున్నాడని ఆయన ఆరోపించారు.మహనీయుల మాసంలో ఉత్సవాలు జరుపుకోకుండా పోలీస్ యాక్ట్ పెట్టడం ప్రజాస్వామ్యానికే చీకటి అని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాకముందు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎలాంటి పరిస్థితులు ఉండేవో అవే పరిస్థితులు మళ్లీ వచ్చాయని,ఆంక్షలతో పరిపాలన చేస్తున్నారని ఆయన గుర్తు చేశారు.ప్రతిపక్ష నాయకుడిగా పోరాటం చేస్తుంటే తమ గొంతునొక్కే ప్రయత్నాలు చేస్తున్నారని,ప్రజాస్వామ్యం,రాజ్యాంగం గురించి తెలియకుండా పాలన చేస్తున్నారని,రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి,మంథనిలో స్థానిక ఎమ్మెల్యే దోపిడి పాలన చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.సంవిదాన్ బచావ్ అంటూ తిరుగుతున్న రాహుల్ గాంధీ మంథనిలో జరుగుతున్న తీరుపై స్పందించాలని,ఇక్కడ సంవిదాన్ ధ్వంసం అయిందనే విషయాన్ని గ్రహించాలన్నారు.ప్రజల ఆకలి తీర్చడం కోసం అంబేద్కర్ అందించిన ఓటు విలువ తెలిపేందుకు తుదిశ్వాస వరకు తన పోరాటం కొనసాగుతుందన్నారు.మహనీయుల దీక్ష స్వీకరించిన దీక్షాపరులు గ్రామగ్రామాన వెళ్లి మహనీయుల ఆశయాలు,ఆలోచన విధానాలపై ప్రజల్లో అవగాహన పెంచాలని,డ్రెస్ కోడ్‌తో గడపగడపకు వెళ్లి మహనీయుల చరిత్రను చాటి చెప్పాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# ప్రగతిశీల ఉద్యమాలతోనే మతోన్మాద ఫాసిజాన్ని అడ్డుకోగలం

- ప్రముఖ కవి గాయకులు కొమిరే వెంకన్న, పి.డి.ఎస్.యు. రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ
- మహబూబాబాద్ లో కామ్రేడ్ జార్జి రెడ్డి సంస్మరణ సభ

**మహబూబాబాద్ ఏప్రిల్ 11(ప్రజాక్షేత్రం):** దేశంలో బిజెపి ఆర్.ఎస్.ఎస్, సంఘ్ పరివార్ శక్తులు అనుసరిస్తున్న మత రాజకీయాలను, మోడీ ప్రభుత్వం పెంచిపోషిస్తున్న మతోన్మాద ఫాసిజాన్ని ప్రగతిశీల ఉద్యమాలతో నే అడ్డుకోగలమని ప్రముఖ కవి, గాయకులు కొమిరే వెంకన్న, పి.డి.ఎస్.యు.తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ లు అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని లయన్స్ క్లబ్ లో ప్రగతిశీల విద్యార్థి ఉద్యమ నేత,పి.డి.ఎస్.యు. వ్యవస్థాపకులు, ఉస్మానియా అరుణతార కామ్రేడ్ జార్జిరెడ్డి 53వ వర్ధంతి స్మారక వారోత్సవాల్లో భాగంగా "జార్జి రెడ్డి సంస్మరణ సభ" పి.డి.ఎస్.యు.జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల గౌతమ్ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా కొమిరే వెంకన్న,కాంపాటీ పృథ్వీ లు మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని, కుల, మత, ఆర్థిక అసమానతలు లేని సమానత్వ సమాజ స్థాపనకు జార్జిరెడ్డి పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఆర్.ఎస్.ఎస్, సంఘ్ పరివార్, వి.హెచ్.పి, భజరంగ్ ధళ్ ల మతోన్మాద ఫాసిస్టు చర్యలు పేట్రేగిపోతున్నాయని, ఫలితంగా దేశ లౌకిక వ్యవస్థ, భిన్నత్వంలో ఏకత్వా స్ఫూర్తి, పౌరుల ప్రజాస్వామిక హక్కులు పూర్తిగా ప్రమాదంలో పడుతున్నాయని తెలిపారు. దేశంలో మోడీ ప్రభుత్వం మనవాద రాజ్య స్థాపనే ధ్యేయంగా, విద్యా కాషాయికరనే లక్ష్యంగా, విద్యారంగంలో విద్యార్థి వ్యతిరేక సంస్కరణలు తీసుకువస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. భావి భారత పౌరుల మెదళ్లలో కుల, మత, అంధత్వంతో కూడిన మూఢత్వా భావాలను నింపుతూ వారిని కుల,మత ఉన్మాదులుగా మార్చే కుట్రలకు పాల్పడుతున్నదన్నారు. తక్షణమే రేవంత్ రెడ్డి ప్రభుత్వం హెచ్.సి.యు. భూముల వేలాన్ని విరమించుకొని, 2324 ఎకరాల భూములను యూనివర్సిటీ పేరున రిజిస్ట్రేషన్ చేయించాలని, ఉస్మానియా యూనివర్సిటీ విడుదల చేసిన అప్రజాస్వామిక సర్కులర్ ను ఉపసంహరించుకొని, యూనివర్సిటీలో ప్రజాస్వామిక వాతావరణం నెలకొల్పాలని డిమాండ్ చేశారు.

టి.యు.సి.ఐ. రాష్ట్ర నాయకులు కొత్తపల్లి రవి మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు డిగ్రీలు, పీజీలు, పీహెచ్డీలు పూర్తి చేసుకున్న విద్యార్థి, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యాయని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి. నరసింహారావు,అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏ.ఐ.యు.కె.ఎస్) మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పైండ్ల యాకయ్య, పి.డి.ఎస్.యు. జిల్లా ఉపాధ్యక్షులు బానోతు నందీశ్వర్, జిల్లా నాయకులు సుహిత లు ప్రసంగించగా, రోహిత్, శ్రావణ్, ఓంకార్ ,ప్రవీణ్, సమీందర్ రెడ్డి, జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.




# బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు తరలి రావాలి.

- వరంగల్ సభకు దండుకట్టండి.
- పాతికేళ్ల పార్టీ సభ దద్దరిల్లాలి.
- గ్రామ గ్రామాన గులాబీ జెండా ఎగరాలి.
- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్.

**పెద్దపల్లి బ్యూరో,ఏప్రిల్ 11(ప్రజాక్షేత్రం):** బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు ధర్మపురి నియోజకవర్గం నుంచి గులాబీ శ్రేణులంతా దండుకట్టాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పిలుపునిచ్చారు.పార్టీ పాతికేళ్ల సభ కనీవినీ ఎరుగని రీతిలో జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ధర్మపురి నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ధర్మపురి పట్టణంలోని ఎస్ హెచ్ గార్డెన్ లో జరిగింది.సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సభ విజయవంతానికి పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ గా పుట్టి 24 సంవత్సరాలు పూర్తి చేసుకొని ప్రస్తుతం 25 సంవత్సరం లో విజయవంతంగా అడుగు పెడుతున్న సందర్భంగా అధినేత కేసీఆర్ పిలుపు మేరకు ఏప్రిల్ 27 న నిర్వహించబోయే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఏప్రిల్ 27 గులాబీ పార్టీ పండుగ రోజని,ఆ రోజు గ్రామ గ్రామాన గులాబీ జెండాలు రెపరెపలాడాలని అన్నారు.ఈ ఎన్నికల్లో కచ్చితంగా బీఆర్ఎస్ పార్టీ మళ్లీ గెలవడం ఖాయం కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని అంశాల్లో విఫలమవుతోందన్నారు.హామీల అమలు దగ్గర నుంచి,పాలనా పరమైన నిర్ణయాల వరకు అభాసుపాలవుతోందని విమర్శించారు.బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తే సహించేది లేదని కార్యకర్తలకు అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు.ఈ సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు విద్యాసాగర్ రావు,మాజీ జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్,డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి,వివిధ మండలాల పార్టీ బాధ్యులు,వివిధ హోదాల్లో ఉన్న నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# యువ వికాసం అమలు కు అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి.

- పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.
- ఏప్రిల్ 30 లోపు రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి.
- లాభదాయకమైన యూనిట్లు ఏర్పాటుకు చర్యలు.
- రాజీవ్ యువ వికాసం పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్.

**పెద్దపల్లి బ్యూరో,ఏప్రిల్ 11(ప్రజాక్షేత్రం):** రాజీవ్ యువ వికాసం అమలు కు అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రాజీవ్ యువ వికాసం పై అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుద్యోగ యువతపై పెద్ద మొత్తంలో ప్రభుత్వం నిధులు ఖర్చు చేస్తూ రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశ పెట్టిందని అన్నారు.రాజీవ్ యువ వికాసం పథకం పొందేందుకు గ్రామీణ ప్రాంతాల్లో తెల్ల రేషన్ కార్డు ఉన్నవారు అర్హులని,తెల్ల రేషన్ కార్డు లేని పక్షంలో ఆదాయ ధ్రువీకరణ పత్రం లో వార్షిక ఆదాయ పరిమితి గ్రామీణ ప్రాంతాలలో 1,50,000 రూపాయల లోపు,పట్టణ ప్రాంతాలలో 2 లక్షల రూపాయల లోపు ఉండాలని కలెక్టర్ తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు తమ ఆధార్ కార్డు,రేషన్ కార్డు లేదా ఆదాయ ధ్రువీకరణ పత్రం,కుల ధ్రువీకరణ పత్రం,రవాణా రంగ పథకాలకు శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్,వ్యవసాయ పథకాలకు పట్టాదారు పాస్ పుస్తకం,దివ్యాంగులు సైతం సర్టిఫికెట్లు,పాస్పోర్ట్ సైజ్ ఫోటో తో ఆన్ లైన్ పోర్టల్ లో లేదా ఆఫ్ లైన్ లో దరఖాస్తు చేయాలని అన్నారు.ఏప్రిల్ 14 వరకు రాజీవ్ యువ వికాసం పథకం క్రింద ఆఫ్ లైన్,ఆన్ లైన్ దరఖాస్తుల స్వీకరణ చేయాలని,ఆన్ లైన్ లో సమర్పించిన దరఖాస్తులను సైతం ప్రింట్ తీసుకొని పెట్టుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.మండల స్థాయిలో ఎంపీడీవో,మండల ప్రత్యేక అధికారి,బ్యాంకర్లు,గ్రామీణ అభివృద్ధి శాఖ నుంచి ఒకరు కలుపుకొని బృందంగా ఏర్పాటు కావాలని అన్నారు. మండల బృందం దరఖాస్తులను స్క్రూటినీ చేసి అర్హులను గుర్తించి జిల్లా బృందానికి పంపాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 32వేల దరఖాస్తులు వచ్చాయని,ఏప్రిల్ 14 వరకు మరో 3 వేల దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు.

**ఏప్రిల్ 30 లోపు రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలి.**

ప్రతి మండలంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ సంక్షేమ శాఖలకు సంబంధించి మంజూరు చేసే యూనిట్ లక్ష్యాల వివరాలను ఏప్రిల్ 15 నాటికి సిద్ధం చేయాలని కలెక్టర్ గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారికి తెలిపారు.ఏప్రిల్ 30 వరకు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం దరఖాస్తులను పరిశీలించి అర్హుల ఎంపికకు ఎంపీడీఓ లు,మున్సిపల్ కమిషనర్లు బ్యాంకర్లతో చర్చించి తుది ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.యువ వికాసం లబ్ధిదారుల ఎంపికకు పాటించే విధి విధానాలు,షెడ్యూల్ పై మీడియా ద్వారా దరఖాస్తుదారులకు సమాచారం అందించాలని కలెక్టర్ తెలిపారు.లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తి పారదర్శకంగా ఉండాలని అన్నారు.దరఖాస్తుల స్క్రుటిని తరువాత పథకానికి ఒక దరఖాస్తు ఎందుకు ఎంపిక చేస్తున్నాం,మరొకరి దరఖాస్తు ఎందుకు తిరస్కరిస్తున్నామో కారణాలు తెలియజేస్తూ జిల్లా కమిటీకి పంపాలని కలెక్టర్ తెలిపారు. ఒక గ్రామంలో ఒకే రకమైన యూనిట్లు స్థాపించకుండా జాగ్రత్తలు పాటించాలని,లాభదాయక యూనిట్ల ఏర్పాటు ప్రతిపాదనలకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్,లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేష్,జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య,జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జె.రంగా రెడ్డి,జిల్లా ఎస్సి సంక్షేమ అధికారి వినోద్ కుమార్,ఈడి ఎస్సీ కార్పొరేషన్,మున్సిపల్ కమిషనర్లు ఎంపిడిఓలు,సంబంధిత ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.



# పార్థివదేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.

**ముత్తారం,ఏప్రిల్ 11(ప్రజాక్షేత్రం):** ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలో సింగిల్ విండో డైరెక్టర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అల్లం గోవర్ధన్ గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మృతుడి పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకోని సంతాపం వ్యక్తం చేశారు.ప్రగాఢ సంతాపం తెలుపుతూ మృతుడి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు,మాజీ జెడ్పీటీసీ చొప్పరి సదానందం,ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ,జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య,మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు వాజిద్ పాషా,సింగిల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరి రావు,మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు అల్లం కుమార స్వామి,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బగ్గని మొగిలి,సింగిల్ విండో డైరెక్టర్స్ ఎలువాక కొమురయ్య,గుజ్జ గోపాలరావు,అలగం పాపారావు,కొంకటి మల్లయ్య,సీనియర్ నాయకులు జక్కుల సాయి,లక్కమ్ ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**ఫోన్ ద్వారా మంత్రి శ్రీధర్ బాబు పరామర్శ.**

అనారోగ్యంతో మృతి చెందిన అల్లం గోవర్ధన్ కుటుంబాన్ని ఫోన్ ద్వారా తెలంగాణ రాష్ట్ర ఐటి పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని సంతాపం వ్యక్తం చేశాడు.భాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు.



# అల్లూరి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో మే 4న సాంస్కృతికోత్సవాలు.పోస్టర్ విడుదల

**విశాఖపట్నం,ఏప్రిల్ 11(ప్రజాక్షేత్రం):** కార్మిక పర్వదినమైన "మేడే" సందర్భంగా అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో మే 4న నిర్వహిస్తున్న సాంస్కృతికోత్సవాలకు సంబంధించిన పోస్టర్ను శుక్రవారం మీడియా సమావేశంలో ఆవిష్కరించారు .ఈ సందర్భంగా విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ ఇన్చార్జి జివిఎస్ రాజేశ్వరరావు మాట్లాడుతూ మేడేను పురస్కరించుకొని మే 4న నిర్వహిస్తున్న సాంస్కృతిక ఉత్సవాలలో సంఘటిత రంగ, అసంఘటిత రంగ కార్మికులు, ఉద్యోగులు,ఉపాధ్యాయులు యూనియన్ల అనుబంధాలతో సంబంధం లేకుండా అందరూ పాల్గొనవచ్చన్నారు.అయితే పాల్గొనే వారెవరైనా వారు ఎదుర్కొంటున్న సమస్యల పైన గాని, సామాజిక న్యాయం, మహిళా సాధికారికత, సమైక్యత,సమానత్వం, దేశభక్తి వంటి అభ్యుదయ భావాలు కలిగిన కళారూపాల ప్రదర్శించాలని కోరారు. పాల్గొనే వారందరికీ మెమెంటోలు,ప్రశంసా పత్రాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఇప్పటికే ఎల్ఐసి, బ్యాంకులు,రైల్వే,ఎలక్ట్రిసిటీ, జీవీఎంసీ,టీచర్లు,ఆశ,స్టీల్, షిప్యార్డ్ తదితర రంగాలకు చెందిన వారు తమ కళారూపాలు ప్రదర్శించడానికి ముందుకు వచ్చారని రాబోయే ఒకటి రెండు రోజుల్లో మిగిలిన వారిని కాంటాక్ట్ చేసి వారిని కూడా భాగస్వాములు చేస్తామని తెలిపారు.విజయ వేణి మాట్లాడుతూ నగరంలోని డాన్స్ అకాడమీలకు చెందిన బృందాలు కూడా ఇందులో పాల్గొంటాయని,అయితే వారు శ్రామిక గీతాలకు శాస్త్రీయ నృత్యాలను ప్రదర్శిస్తారని తెలిపారు.నాగేశ్వరరావు మాట్లాడుతూ పాల్గొనే వ్యక్తులు లేక బృందాల పేర్లు ఏప్రిల్ 20 కల్లా పంపాలని, అలా వచ్చిన పేర్లను క్రోడీకరించి ప్రోగ్రాం షీట్ తయారు చేస్తామని,2023లో మేడేను విజ్ఞాన కేంద్రంగా కన్నుల పండుగగా నిర్వహించామని,ఈసారి అంతకన్నా ఎక్కువ మందితో ఎక్కువ కళారూపాలతో వైభవోపేతంగా నిర్వహిస్తామని తెలిపారు.బుజ్జి మాట్లాడుతూ ఆ రోజు పాల్గొనే వారందరికీ ఉచిత భోజనం,టీ,స్నాక్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.




# తెలంగాణ రాష్ట్ర సాధనలో జర్నలిస్టుల పాత్ర చారిత్రత్మకం

**టి యు జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్**

**వలిగొండ,ఏప్రిల్ 11(ప్రజాక్షేత్రం):** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తెలంగాణ జర్నలిస్టుల నినాదముతో, రాష్ట్ర సాధన ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజలను జర్నలిస్టులు సమన్వయం చేసి, మీడియా ద్వారా తెలంగాణ ఉద్యమాన్ని పతాక స్థాయికి తీసుకెళ్లిన ఘనత జర్నలిస్టుది అని టి యు జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు. నాడు తెలంగాణ కోసం జర్నలిస్టులు పోరు చేస్తే,నేడు జర్నలిస్టులకు తెలంగాణ ఉద్యమకారులు అండగా నిలబడ్డారు అని కిష్టఫర్ అన్నారు.తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ జర్నలిస్టులను కూడా ఉద్యమకారులుగా గుర్తించి వారికి న్యాయం చేయాలని అన్నారు.లేనిపక్షంలో టియు జెఏసి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని డిమాండ్ చేశారు.



# ప్రగడవరంలో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**ఏలూరు,ఏప్రిల్ 11 (ప్రజాక్షేత్రం):** ప్రగడవరం గ్రామంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి శుక్రవారం నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రగడవరం గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లూరి చంద్రశేఖర్ రెడ్డి హాజరై జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఎక్స్ ఎంపీపీ మరీదు వెంకట్రావు, నాయి బ్రాహ్మణ సాధికార కమిటీ జిల్లా కన్వీనర్ కొప్పెర్ల నాగరాజు,ఎక్స్ ఎంపీటీసీ కొనకల్ల వీర్రాజు,నియోజకవర్గ నారా లోకేష్ యువజన ఫౌండేషన్ కార్యదర్శి చక్రపు మారేశ్వరరావు,చిమట వెంకటేశ్వరరావు,నిమ్మల ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రజాక్షేత్రం
తెలుగు దినపత్రిక
12.04.2025
శనివారం | హైదరాబాద్

## రైతులకు పోలీసుల కీలక సూచన

చేర్యాల టౌన్ ,పెద్దపల్లి,ఏప్రిల్11(ప్రజాక్షేత్రం) చేర్యాల ఎస్ఐ నిరేష్ మాట్లాడుతూ రోడ్లపై ధాన్యం పోయడం వల్ల అలాగే వారిపైన నల్లని కవర్ కప్పి చుట్టూ రాళ్లు పెట్టడం వలన వాహనదారులు మోటార్ సైకిల్ వాహనదారులు రాత్రి సమయాలలో అది గమనించక అట్టి కుప్పలమిదికి వెళ్లి ప్రమాదం జరిగి చనిపోవుచున్నారని ఇట్టి కల్లాలను బావి దగ్గర ఇండ్ల వద్ద లేదా ఇతర నిర్జల ప్రదేశాలలో ధాన్యం పోయడానికి ఏర్పాటు చేసుకోవాలనీ సూచించారు. నిర్లక్ష్యంగా రోడ్లపై ధాన్యం పోసి అమాయక ప్రజల ప్రాణాలు పోవడానికి కారణం కావొద్దని అన్నారు. రోడ్లపై ధాన్యం పోయవద్దని రైతులకు సూచించారు.

## తాగిన మత్తులో తల్లిపై అత్యాచారయత్నం.

- రోకలి బండతో కొట్టి చంపిన కన్నతల్లి.
- కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న పోలీసులు.
- పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలంలో ఘటన.



ముత్తారం,పెద్దపల్లి,ఏప్రిల్11(ప్రజాక్షేత్రం): తాగిన మత్తులో కన్న తల్లిపై అత్యాచారయత్నానికి ప్రయత్నం చేసి తల్లి చేతిలో హత్యకు గురైన ఘటన పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది.ముత్తారం పోలీసులు,స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ముత్తారం గ్రామానికి చెందిన మహేష్ నరేష్ (33)అనే వ్యక్తి గత కొద్ది రోజుల నుండి తాగుడుకు బానిస కావడంతో తన భార్యతో విడాకులు అయ్యాయి.విడాకులు అయినప్పటి నుంచి అతిగా మద్యం సేవిస్తూ మద్యానికి డబ్బులు ఇవ్వకపోతే వారి తల్లిదండ్రులను కొడుతు బూతులు తిడుతుండేవాడు.ఇదే క్రమంలో గురువారం రాత్రి 11:30 గంటల సమయంలో తల్లితండ్రులు పడుకున్న తర్వాత నరేష్ అతిగా మద్యం సేవించి ఇంట్లోకి వచ్చి మరొక రూమ్ లో ఉన్న తన తల్లి లక్ష్మి (61) వద్దకు పోయి చేయి పట్టుకొని మానభంగం చేయడానికి ప్రయత్నించగా ఆమె అతన్ని నెట్టివేసి దగ్గర్లో ఉన్న రోకలి బండతో నరేష్ తలపై,నుదుటిపై,ఛాతి పై కొట్టడంతో తీవ్ర గాయాలు అయ్యాయి.అతన్ని పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా డాక్టర్లు చూసి నరేష్ చనిపోయడని తెలిపారు.నరేష్ తండ్రి రాజయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు లక్ష్మీ పై హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన్నట్లు పోలీసులు తెలిపారు.

## వన్ నేషన్,వన్ టాక్స్,వన్ మార్కెట్ జీఎస్టీ లక్ష్యం

- జీఎస్టీ పై తప్పుడు ప్రచారం జరుగుతోంది.
- జీఎస్టీ కమిషనర్ పి ఆనంద్ కుమార్.



విశాఖపట్నం,ఏప్రిల్ 11(ప్రజాక్షేత్రం):కేంద్రం,రాష్ట్ర పరిధిలో వన్ నేషన్,వన్ టాక్స్,వన్ మార్కెట్ లక్ష్యంతో జీఎస్టీ పనిచేస్తుందని జీఎస్టీ కమిషనర్ పి ఆనంద్ కుమార్ తెలిపారు.ఈ మేరకు శుక్రవారం సి హార్స్ జంక్షన్లోని జీఎస్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడీ ఆశయం మేరకు జీఎస్టీ పనిచేస్తుందన్నారు. వ్యాట్, ఇతర టాక్సులను కలిపి ఓకే టాక్స్ గా జిఎస్టి వచ్చిందన్నారు.ఎడ్యుకేషన్, హెల్త్ కేర్,తదితర వాటిపై జీఎస్టీ మినహాయింపు ఉంటుందన్నారు.నిత్యవర సరుకులపై జీఎస్టీ వేస్తున్నారని తప్పుడు ప్రచారం జరుగుతుందన్నారు.బ్రాండెడ్ వస్తువులపై జీఎస్టీ ఉంటుందని,అన్ బ్రాండెడ్ వస్తువులు అనగా పెరుగు, బియ్యం నూనె,తదితర వాటిపై ఉండదని,25 కేజీలు దాటితే జీఎస్టీ వర్తిస్తుందన్నారు.ఏడు సంవత్సరాల తొమ్మిది నెలల్లో 60 వేల కోట్ల నుండి లక్ష కోట్ల రూపాయలు పైన జీఎస్టీ వసూలు దాటిందన్నారు. ప్రభుత్వ,ప్రైవేట్ సెక్టార్ లలో జరుగుతున్న వాటిపై కూడా జీఎస్టీ ఉంటుందన్నారు.జీఎస్టీ వసూలు లేకపోతే దేశం అభివృద్ధి చెందదన్నారు. జీఎస్టీ ద్వారా వచ్చిన డబ్బులను ప్రభుత్వ పనులకు, సంక్షేమ పథకాలకి ఉపయోగిస్తారన్నారు. అమరావతి,పోలవరం, తదితర వాటికి జీఎస్టీ ద్వారా వచ్చిన డబ్బులను కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తుందన్నారు.ఇటీవల 2025 కేంద్ర బడ్జెట్ లో అధిక మొత్తాన్ని కేంద్రం ప్రకటించిందని,జీఎస్టీ వలన ఇది సాధ్యమైందన్నారు. పేదవారికి ప్రవేశపెట్టిన కేంద్ర యోజన పథకం,ఆయుష్మాన్ భవ వంటి పథకాలకు జీఎస్టీ నుండి వచ్చినవే అన్నారు. రాష్ట్రంలో రెండు లక్షల మంది జిఎస్టి టాక్స్ పే చేసేవారు ఉన్నారన్నారు.పన్నుల చెల్లింపులలో గతంలో జరిగే అవినీతి నియంత్రణ లోకి వచ్చిందన్నారు.జీఎస్టీ పరిధిలోకి పెట్రోలు,డీజిల్ అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకురావాలని ప్రపోజల్ చేస్తే జరుగుతుందన్నారు. త్వరలో ఇన్సూరెన్స్ పైన కూడా జిఎస్టి మినహాయింపు ఉంటుందన్నారు. జీఎస్టీ చట్టం కఠినంగా ఉందని, ఫేక్ ఇన్వాయిస్ విషయంలో సీరియస్ గా వ్యవహరిస్తున్నామని,2000 కోట్ల రూపాయలు ఫ్రాడ్ చేసిన ఒక వ్యక్తిని ఇటీవల అరెస్ట్ చేసినట్టు చెప్పారు. భవిష్యత్తులో చేపట్టబోయే రాష్ట్ర జిఎస్టి ఆడిట్ పై వర్చువల్ విధానంలో ఆయన ఈ మేరకు అధికారులతో చర్చించారు. సమావేశంలో జిఎస్టి అధికారులు సత్యనారాయణ,అరవింద్ దాస్,రవికిరణ్,వెంపర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సమానత్వం కోసం జ్యోతిరావు పూలే చేసిన సేవలు మరువలేనివి

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం**

నాంపల్లి,తిరుమలగిరి 11( ప్రజాక్షేత్రం):సామాజిక సమానత్వం కోసం జ్యోతిరావు పూలే చేసిన సేవలు మరువలేనివని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. శుక్రవారం చందూరు మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా జ్యోతి రావు పూలే 11 ఏప్రిల్ 1827 న జన్మించాడని, నవంబర్ 28, 1890 న మరణించారని ఆయన తెలిపారు.ఆయన బ్రతికినంత కాలం సామాజిక సమానత్వం కోసం పోరాడారని,బాల్యంలో అనుభవించిన దుర్భర జీవితం 19 వ శతాబ్దపు చీకటి రోజుల్లో బ్రాహ్మణీయ కులతత్వపు కోరల్లో చిక్కి శల్యమై పోతున్నా అణగారిన వర్గాలలో కుల నిర్మూలన దృక్పథాన్ని బోధించి అగ్రకులాల దోపిడీ వర్గానికి వ్యతిరేకంగా అట్టడుగు వర్గాల ప్రజలను సామాజిక విప్లవం దిశగా మేల్కొలిపిన తొలి సామాజిక విప్లవ చైతన్య స్ఫూర్తి మహాత్మా జ్యోతి రావు పూలే అని కొనియాడారు. మన భారత దేశంలో స్త్రీల విద్యాభివృద్ధికిమొదటగా అంకురార్పణ చేసిన మహానీయుడు జ్యోతి రావు పూలేని తెలిపారు. మొట్టమొదటి సారి స్త్రీలకు పాఠశాలలను నెలకొల్పి తన బార్య అయిన సావిత్రి భాయి పూలే ను మొదటి ఉపాధ్యాయురాలిగా మార్చాడన్నారు.బడుగు బలహీన వర్గాల ప్రజల బానీస బ్రతుకుల నుంచి విముక్తి కోసం అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప సంఘసంస్కర్త అన్నారు.కరుడుగట్టిన సామాజిక కట్టుబాట్లను తీవ్రంగా వ్యతిరేకించి వాటి నిర్మూలనకు జీవితమంతా పరితపించాడని ఆయన అన్నారు.మన భారత దేశానికి ఆ మహానీయుడు చేసిన సేవలు మరువలేనివని గ్రామ స్థాయి నుంచి నేటి యువత మహాత్మా జ్యోతి రావు పూలేను ఆదర్శంగాతీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం చందూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ,సిపిఎం సీనియర్ నాయకులు మొగుదాల వెంకటేశం,చిట్టిమల్ల లింగయ్య, ఈరటి వెంకటయ్య,కొత్తపల్లి నరసింహ,బల్లెం స్వామి, హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు సాయం కృష్ణయ్య, కావలి బిక్షం, దోటి జగన్,కావలి చిరంజీవి, గాలెంక నరేష్,సాయం శేఖర్ పాశం శేఖర్,బొమ్మర గోని లింగస్వామి,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## గాడ్సే వారసులను అడ్డుకుందాం రండి

**జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గాప్రసాద్**

ఖమ్మం,ఏప్రిల్ 11 (ప్రజాక్షేత్రం): దేశానికి స్వాతంత్రం వచ్చిన ఆరు నెలల్లోనే గాంధీజీ పై గాడ్సే తూటా పేల్చి హత్య చేశాడని, గాడ్సే ఆలోచన ధోరణిని అవలంబిస్తున్న ఆయన వారసులను అడ్డుకుందామని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్ ప్రజలకు పిలుపునిచ్చారు.

ప్రజల హక్కులకు భంగం కలిగిస్తున్న బిజెపి పాలకుల అప్రజాస్వామిక విధానాలను తిప్పి కొట్టాలని కోరారు.

రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ, రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ, అప్రజాస్వామిక పాలన సాగిస్తున్న బిజెపి విధానాలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమాలను కాంగ్రెస్ పార్టీ ఖమ్మం నగరంలో నిర్వహిస్తుంది.ఖమ్మం నగరం 47,35 డివిజన్లో కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమాలు నిర్వహించింది.

ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎబ్లాక్ అధ్యక్షుడు,ఖమ్మం 3 టౌన్ ఏరియా కోఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్.అధ్యక్షతన నాళం సతీష్,యూసఫ్, వెన్నా పండు, బాలిని శ్రీనివాస్ నేతృత్వంలో నిరసన కార్యక్రమాలు జరిగాయి.కాలవొడ్డు రాజీవ్ గాంధీ విగ్రహం నుండి బురద రాఘవపురం అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు నేతలు డివిజన్ కేంద్రాలలో సభలు నిర్వహించారు.రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనను కాపాడుకుంటూ జై బాపు,జై భీమ్, జై సంవిధాన్ నినాదాలతో కాంగ్రెస్ శ్రేణులు,ప్రజలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ.మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ, అప్రజాస్వామిక పాలన సాగిస్తున్న బిజెపి విధానాలను ప్రజలు నిరసించాలన్నారు. దేశాన్ని పదేళ్లగా పాలిస్తున్న బిజెపి రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ అప్రజాస్వామిక విధానాలకు పాల్పడుతోందన్నారు. రాజ్యాంగం చూపిన మార్గంలో పయనిస్తూ దృఢమైన సమాజాన్ని నిర్మిద్దామని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రాయల నాగేశ్వరరావు (రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్) పాల్గొని ప్రసంగించారు.కాంగ్రెస్ నేతలు మిక్కిలినేని నరేంద్ర,కొప్పెర ఉపేందర్,కన్నం ప్రసన్న కృష్ణ, ముస్తఫా రఫీద బేగం,బాణాల లక్ష్మణ్( ఓబీసీ పట్టణ అధ్యక్షులు), నరాల నరేదర్ ఐఎన్టి యూ సీనగర అధ్యక్షుడు),బోజేడ్ల సత్యనారాయణ(ఎఎంసీ డైరెక్టర్),సింగం అంజయ్య,ఎకే రావు,వెంకన్న (యస్వీ టైలర్స్),బాలిని రమేష్,ఎస్ కె. జాకీర్,నిమ్మలబోయిన సురేష్, జానీ మియా,బద్రి. జానీ,రేగు. లింగుస్వామి,మరాఠీ రమేష్,గోపి, బొమ్మ ఉదయ్, లక్కీ ఉపేందర్,సముద్రాల శ్రీనివాస్,పత్తికొండ శ్రీను, రషీద్,రజ్జి తదితరులు పాల్గొన్నారు.



## విశాఖ స్టీల్ప్లాంట్లో కార్మికుల తొలగింపులు ఆపండి:సిఐటియు

- ఏప్రిల్ 16 నుండి కాంట్రాక్ట్ కార్మికుల నిరవధిక సమ్మె
- విశాఖ ఎంపి, గాజువాక ఎమ్మెల్యే నోరు తెరవాలి-సిఐటియు డిమాండ్


విశాఖపట్నం,ఏప్రిల్ 11(ప్రజాక్షేత్రం): విశాఖ స్టీల్ ప్లాంట్ లో కాంట్రాక్ట్ కార్మికుల తొలగింపు ఆపాలని, తొలగించిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ ఏప్రిల్ 16 నుండి కాంట్రాక్ట్ కార్మికులు నిరవధిక సమ్మె చేపట్టనున్నట్టు సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగరావు తెలిపారు.ఈ మేరకు శుక్రవారం జగదాంబ జంక్షన్,కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్టీల్ప్లాంట్ లో గత మూడుమాసాల్లో 3వేలమందికి పైగా కాంట్రాక్ట్ కార్మికులను అక్రమంగా తొలగించారన్నారు.గత నెలలో 1213 మందిని వి.ఆర్.ఎస్ పదవీవిరమణతో పర్మినెంట్ ఉద్యోగులను,ఆఫీసర్లను బయటకు పంపారని తెలిపారు.కాంట్రాక్ట్ కార్మికులను 4వేల మందిని గత ఏడాది అక్టోబర్ 1న ఒకే రోజు తొలగించాలని ముందు నిర్ణయించారని తెలిపారు. అయితే శాంతిభద్రతల సమస్యలకు భయపడి వెనక్కుతగ్గారన్నారు. కాంట్రాక్ట్ కార్మికులు నైపుణ్యంతో 30 సం.లుగా పని చేస్తున్న, వారిని తొలగించడం విశాఖ స్టీల్ప్లాంట్ ఉత్పత్తికే తీవ్ర విఘాతం కలుగుతుందని చెప్పారు.కాంట్రాక్ట్ కార్మికులలో అత్యధికమంది నిర్వాసితులేనని,వీరికి ఒక్క సెంటు కూడా భూమి లేదని వీరిని తొలగిస్తే నిర్వాసిత కాలనీలు ఎడారిలైపోతాయన్నారు. ప్లాంట్ లో ఉద్యోగులను తొలగిస్తే ఉత్పత్తి ఎలా పెంచుతారని ప్రశ్నించారు. విశాఖ స్టీల్ను ప్రైవేట్కు కట్టబెట్టే బాటలో కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని, ఒక వైపున నక్కపల్లిలో ఆర్సిలార్ మిట్టల్ నిర్మించే 7.3మిలియన్ టన్నుల స్టీల్ప్లాంట్ లో 20వేల మందికి ఉద్యోగాలొస్తాయని ప్రభుత్వం అనుమతిచ్చిందన్నారు. విశాఖ స్టీల్ప్లాంట్ లో 22వేల మంది కార్మికులు పనిచేస్తున్నారని, మరో 5200 పోస్టులు ఖాళీలున్నా నింపడం లేదన్నారు. రాష్ట్రంలో ఉపాధి కొత్త పరిశ్రమల ద్వారా కల్పిస్తామని బడాయిలు చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం విశాఖ స్టీల్ లో ఉన్న ఉద్యోగులను తొలగించడాన్ని సిఐటియు తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. కార్మికుల తొలగింపు విషయంలో విశాఖ ఎంపి, గాజువాక ఎమ్మెల్యే జోక్యం చేసుకోని స్టీల్ మంత్రిత్వ శాఖతో మాట్లాడాలని కోరారు. అనకాపల్లి జిల్లా డి.ఎల్.పురం, రాజీపేట, బోయపాడు, అమలాపురం, బంగారమ్మపేట, పెంటకోట గ్రామాల పక్కన ఉన్న 2.9 కి.మీ.పొడవు సముద్రపాత్రాన్ని ఆర్సిలార్ మిట్టల్ నిప్పన్ స్టీల్కు ప్రభుత్వం కేటాయించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం అన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులు కె.ఎం.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి.కుమార్, కోశాధికారి ఎస్.జ్యోతీశ్వరరావు పాల్గొన్నారు.




## మహాత్మ జ్యోతిరావ్ పూలే సావిత్రి బాయి పూలే దంపతులకు భారత రత్న ప్రకటించాలి.

**ఓసీ,యస్సీ, యస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జయంతి**

యాదాద్రి భువనగిరి ఏప్రిల్ 11(ప్రజాక్షేత్రం):ఆలేరు నియోజకవర్గం ఆత్మకూర్ (యం)మండలం కేంద్రంలో ఓసీ, యస్సీ, యస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతి రావ్ పూలే 198 వ జయంతి ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులుఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ ఓసీ, యస్సీ, యస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల నాయకులతో కలసి మాట్లాడుతూ భారత సమాజంలో కులాల బానిసత్వం పోవాలని వివక్షతకు వ్యతిరేఖంగా మొట్టమొదట ఉద్యమించిన వెలుగురేఖ మహాత్మా జ్యోతి రావ్ పూలే అని, మొదటగా తన జీవిత భాగస్వామి సావిత్రీబాయి పూలే కు అక్షరాలు నేర్పించి స్త్రీలకు, నిమ్న వర్గాలకు పాఠశాలలు స్థాపించి చదువును ప్రసాదించిన మహోన్నతుడు అని కొనియాడడం జరిగింది. మహాత్మ జ్యోతిరావ్ పూలే మరణానంతరం జన్మించిన భారత రాజ్యాంగ నిర్మాత డా బీ ఆర్ అంబేద్కర్ పూలే పోరాటాల గూర్చి తెలుసుకొని పూలేనే తన గురువుగా స్వీకరించాడని అన్నారు. సమాజం లో రుగత్మలు తొలగడానికి తమ జీవితం మొత్తం దార పోసిన మహాత్మ జ్యోతిరావ్ పూలే చదువుల తల్లీ సావిత్రి బాయి పూలే దంపుతులకు భారత రత్న ఇవ్వాలని కోరడం జరిగింది. ఆ మహనీయులు వేసిన భాటల్లోనే వారి స్ఫూర్తితోనే ముందుకు సాగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓసీ, యస్సీ, యస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల నాయకులు ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, బోడ స్వామి మాల, మామిడి శ్రీనివాస్ రెడ్డి, ఉప్పలపహాడ్ చంద్రా రెడ్డి, గట్టు శేఖర్ మాదిగ, మామిడి అనిల్ మాదిగ, ఎలాగందుల విజయ్ పద్మ శాలీ, బెజ్జరబోయిన మహేష్ ముదిరాజ్, శిగ మల్లేష్ గౌడ్, వనం మధు ఎరుకల, మహమ్మద్ శానూర్ తదితరులు పాల్గొన్నారు.



## పోగొట్టుకున్న మొబైల్ లను సేకరించి బాధితులకు అప్పగింత




నిజామాబాద్, ఏప్రిల్11(ప్రజాక్షేత్రం):ఆర్మూర్ పరిసరాల ప్రాంతాల ప్రజలు పోగొట్టుకున్న ఫోన్ లను ఆర్మూర్ పోలీస్ స్టేషన్ లో సీఐ సత్యనారాయణ శుక్రవారం బాధితులకు అప్పగించారు.సి,ఇ,ఐ,ఆర్ పోర్టల్ ద్వారా సేకరించామని ఆర్మూర్ ఎస్ హెచ్ ఓ తెలిపారు.సుమారు పది మొబైల్ ఫోన్ లను సేకరించి బాధితులకు అప్పగించామని అన్నారు.ఈ సందర్భంగా బాధితులు,పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.


## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

చివ్వేంల,ఏప్రిల్ 11(ప్రజాక్షేత్రం):శుక్రవారం ఏ పి డి సురేష్ తో కలిసి సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్, చివ్వేంలకాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధారావత్ వీరన్న నాయక్ కుడకుడ ధాన్యం కొనుగోలు కేంద్రమును వారు ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతుల కోసం పనిచేస్తుందని, రైతుల నుండి నేరుగా ధాన్యం కొనుగోలు చేయడానికి, ధాన్యం కొనుగోలులో దళారుల పాత్ర లేకుండా చేయడానికి ప్రతి గ్రామంలో ఐకెపి కేంద్రాలు ఏర్పాటు చేసి స్థానిక పొదుపు సంఘాల మహిళలకు కేంద్రాల నిర్వహణ భాధ్యతలు అప్పగించారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి గ్రామంలో ఐకెపి కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారని,దొడ్డు రకం ధాన్యానికి క్వింటాల కు 2,320 రూపాయలు మద్దతు ధర నిర్ణయించారని కాబట్టి గ్రామ రైతులు ఐకెపి కేంద్రానికి తాము పండించిన ధాన్యాన్ని తేమ,మట్టిపెళ్లలు లేకుండా తీసుకుని వచ్చి మద్దతు ధర పొందాలని అన్నారు.ప్రభుత్వ కొనుగోలు కేంద్రం కాబట్టి రైతులు,ఐకెపి కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఏపీఎం సైదయ్య, మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, సోమయ్య, కోటేశ్వరి, జానకమ్మ నవీన్,సుదర్శన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరన్ననాయక్,నాగు నాయక్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## మాదగోని లక్ష్మమ్మ చిత్ర పటానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

మునుగోడు,ఏప్రిల్ 11(ప్రజాక్షేత్రం):మండలంలోని రత్తిపల్లి గ్రామానికి చెందిన నిజామాబాద్ ఎస్ ఎస్ ఆర్ విద్యాసంస్థల అధినేత మాదగోని మారయ్య గౌడ్,మునుగోడు మండల నమస్తే తెలంగాణ విలేకరి మాదగోని బిక్షం గౌడ్ ల మాతృమూర్తి మాదగోని లక్ష్మమ్మ అనారోగ్యంతో మరణించారు.విషయం తెలుసుకున్న మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి శుక్రవారం రత్తిపల్లి గ్రామంలో మాధగోని లక్ష్మమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి,బి ఆర్ఎస్ మండల అధ్యక్షుడు మందుల సత్యం, మండల ప్రధాన కార్యదర్శి పగిళ్ల సతీష్ మాజీ ఎంపీటీసీ, పోలగోని సైదులు,ఈద శరత్ బాబు మునుగోడు సోషల్ మీడియా కన్వీనర్ దోటి కరుణాకర్, ప్రజా సేవకులు బోయ లింగస్వామి,బి ఆర్ఎస్ నాయకులు బండారు శ్రీను, జీడిమెట్ల జలంధర్,బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 14వ తేది ముగింపు

**దమ్మపేట ఏప్రిల్ 11(ప్రజాక్షేత్రం):**రేవంత్ రెడ్డి సర్కార్ ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం ఈ నెల 14 వ తేదిన ముగియడంతో నిరుద్యోగులంత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ రవీందర్ రెడ్డి అన్నారు యువతకు ఉపాధి అవకాశం లక్ష్యంగా ఈ పథకం ఉద్దేశమని తెలిపారు విజ్ఞతతో తగు యూనిట్లను ఎంపిక చేసుకొని 14వ తేదీ లోపు అప్లై చేసుకోమని కోరారు.



## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11(ప్రజాక్షేత్రం):**మహాత్మ జ్యోతిరావు పూల 199, జయంతి వేడుకలు శుక్రవారం చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జి, నాగని ఆర్కే ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా నాగర్ గూడ, చౌరస్తా వద్ద ఘనంగ మహాత్మ జ్యోతి పూలే 198వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కొందరు వక్తలు మాట్లాడుతూ గత 19వ శతాబ్దంలో భారతీయ సామాజిక, వ్యవస్థను, ఆనాటి పురాతన సాంప్రదాయాలు, కఠిన ఆచారాలు, కట్టుబాట్లు, విరివిరియం చేశాయి. వేద కాలంలో ఏర్పడిన, వర్ణ వ్యవస్థ కాలగమనంలో జన్మపరమైన కుల, వ్యవస్థగా మారింది. ఆధునిక యుగంలో సామాజిక వివక్షకు దారితీసింది, మన స్మృతి, వర్ణ సామాజిక, దారి తీసింది. కేవలం వృత్తిపరమైన దికాకుండా, జన్మ పరమైనదిగా నిర్ధారించింది, సమాజానికి కుల, వర్గాల పేరిట విభజించింది, వర్గ వ్యవస్థ లోపాల వల్ల కఠిన కుల వ్యవస్థగా, మారి సమాజంలో అసమానతలకు, దారితీసింది, తద్వారా కుల,పర అణిచివేతలు, లింగ వివక్ష పెరిగాయి. శ్రామిక వృత్తి కులాలను, శూద్రులుగా, చెబుతూ, హక్కులను కాల రాసింది, ఇది దాదాపు 3 వేల సంవత్సరాల నుండి కొనసాగుతుంది, 19వ శతాబ్దంలోని ఆధునిక విద్యా విధానం ఫలితంగా విశ్వాసాలు సాంప్రదాయాలను, ప్రశ్నించే తత్వం, యువకులకు,ఈ ఆధునిక ఆలోచన, ధోరణి వల్ల గొప్ప స్ఫూర్తిని పొందిన జ్యోతి బాపులే 1827 లో మహారాష్ట్రలోని వెనుకబడిన మాలి, సామాజిక వర్గానికి చెందిన కుటుంబంలో జన్మించారు, స్కాట్ మిషన్ పాఠశాలలో రావిణ్యత విద్యను పొంది. 13వ పోయేటనే, సావిత్రిబాయిని వివాహం చేసుకున్నాడు, జ్యోతి పూలే చిన్న తనములో నేతన, అనీ స్నేహితుని పెళ్లికి హాజరైన సమయంలో కులం పేరుతో అవమానానికి గురయ్యారు. ఈ సంఘటన కుల వ్యవస్థ వల్ల, సమాజానికి జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించేలా, జ్యోతి పూలేను ఆలోచింపజేసింది జ్యోతి పూలేకి పుస్తక పఠనం పట్ల ఆసక్తి ఎక్కువ శివాజీ లాస్సింగ్ తన జీవిత చరిత్రలు ప్రభావితం చేయడం వల్ల దేశభక్తి, నాయకత్వం, లక్షణాలు సంప్రదించాయి. సమాజం విద్యాపరంగా, ఎదిగినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆశించారు. అనేక పాఠశాలలో నెలకొల్పి శ్రీ విద్యను ప్రోత్సహించారు.1888లో జ్యోతిబాపూలే, మహారాష్ట్ర సామాజిక ఉద్యమకర్త విఠల్రావు కృష్ణ జి అంబేద్కర్ మహాత్మా బిరుదులు ప్రసాదించారు. జ్యోతి బాపు పూలే 24 సెప్టెంబర్ ఆత్మ బిరుదులు ప్రసాదించారు. జ్యోతి పూలే, నిమ్మకుల, తరగతుల వర్గాలకు సామాజిక న్యాయం మానవ హక్కుల, సాధనకు, ఇది అంకితం చేయబడింది. ఈ కార్యక్రమంలో నాగర్ గూడా మాజీ సర్పంచ్ కృష్ణ గౌడ్ మాజీ ఎంపీటీసీ, పాండు, చందన వెల్లి కాంగ్రెస్ సీనియర్ సీనియర్ నాయకులు పంతులు, తాళ్లపల్లి, మాజీ అంబేద్కర్ సంఘ అధ్యక్షులు, ఆసిగారి మల్లేష్, అప్పలి శ్రీను, సమ్మె సత్తయ్య, ఆసిగారి నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.



## వరి ధన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్

**ఖమ్మం,ఏప్రిల్ 11(ప్రజాక్షేత్రం):**ఏన్కూర్ మండల పరిధిలోని గ ఏన్కూర్, బురదరాఘవాపురం, తిమ్మరావుపేట, ఆరికాయలపాడు,గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అధికారులతో, నాయకులతో కలిసి ప్రారంభించినారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో రైతుకు ఎంతో ప్రాధాన్ చేస్తూ గడిచిన కాలంలో రైతులు పండించిన ప్రతి వరి ధాన్యం గింజను కొనుగోలు చేసి అదే విధంగా క్వింటాకు రూ.500 వందల బోనసుతో కలిపి మద్దతు ధర ఇచ్చిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ ప్రభుత్వం ఈనాడు రైతు ఎప్పుడు కూడా అధైర్య పడకుండా ఉండాలని ఈ ప్రభుత్వం రైతు పక్షాన పనిచేస్తుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రైతులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల హక్కులకై టిడబ్ల్యూజేఎఫ్ ది అహర్నిషల పోరాటం..

- టి డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య
- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి .బసవపున్నయ్య.
- జర్నలిస్టుల హక్కుల పోరాటానికై ఫెడరేషన్ కీలక పాత్ర..
- టిడబ్ల్యూజేఎఫ్ లో 200 మంది జర్నలిస్టుల చేరికలు.

**తుక్కుగూడ ఏప్రిల్ 11(ప్రజాక్షేత్రం):**జర్నలిస్టుల సమస్యలపై (టిడబ్ల్యూజేఎఫ్) తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ భవిష్యత్తులో పెద్ద ఎత్తున జర్నలిస్టులను ఏకతాటిపై తీసుకొచ్చి బలమైన ఉద్యమం నిర్వహించబోతుందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య అన్నారు. రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ ఎస్ఎన్ గార్డెన్ లో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మిద్దెల సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన జర్నలిస్టుల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సైదులు జిల్లాకు సంబంధించిన కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి జర్నలిస్టులో భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు సోమయ్య, బసవన్నయ్య మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం టిడబ్ల్యూజేఎఫ్ ఎల్లవేళలా అహర్నిశలు పోరాడుతుందనీ అన్నారు గత ప్రభుత్వం లాగానే ప్రస్తుత ప్రభుత్వం వ్యవహరిస్తుందని అర్హులైన జర్నలిస్టులకు ఇండ్లు ఇళ్ల స్థలాలు ప్రత్యేక రక్షణ చట్టం హెల్త్ కార్డులు అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కష్టపడే మనస్తత్వం ఉన్న సభ్యులను సంఘం కాపాడుకుంటుందని భవిష్యత్తులో ప్రభుత్వాలు వ్యవరిస్తున్న తీరుపై పెద్ద ఎత్తున బలమైన ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

**టి డబ్ల్యూ జే ఎఫ్ సభ్యత్వ నమోదుకు భారీ స్పందన**

టిడబ్ల్యూజేఎఫ్ నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఐజేయు మరియు 143 నుండి ఫెడరేషన్ యూనియన్ లో చేరడానికి మంచి స్పందన లభించింది. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం సాధన కోసం టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ జర్నలిస్టుల హక్కుపై పోరాడుతున్నందుకే ఈ భారీ స్పందన రావడానికి కారణమైందని అన్నారు. ఆ రెండు యూనియన్లకు చెందిన వివిధ నియోజకవర్గాలు, మండలాల పలువురు జర్నలిస్టులు ఆయా సంఘాలకు రాజీనామా చేసి టిడబ్ల్యూజేఎఫ్ లో దాదాపు 200 మందికి పైగా చేరారు ఐఎఫ్ డబ్ల్యుజె జాతీయ కార్యదర్శి పులిపలుపుల నేషనల్ కౌన్సిల్ మెంబర్ బి. దేవేందర్ జిల్లా కమిటీ సభ్యులు మల్లేష్ నరేష్ నరసింహారెడ్డి ఆంజనేయులు అలుగొండ శ్రీనివాస్ లక్ష్మణ్ పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు. టియూడబ్ల్యూజే ఐజేయు 143 సంఘాల, నుండి రాజీనామా చేసి చేసిన వారిలో రంగారెడ్డి జిల్లా వార్త స్టాఫ్ రిపోర్టర్ రఘుపతి సూర్య దినపత్రిక జిల్లా రిపోర్టర్ గణేష్ దిశా రిపోర్టర్ సురేష్ లతో పాటు జిల్లా వ్యాపితంగా సుమారుగా రెండు వందల మంది జర్నలిస్టులు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ సంఘం లో చేరారు.



## అంగరంగ వైభవంగా శ్రీ మహమ్మాయిదేవి బ్రహ్మోత్సవాలు..!



**సుల్తానాబాద్, ఏప్రిల్ 11(ప్రజాక్షేత్రం):**అంగరంగ వైభవంగా శ్రీ మహమ్మాయిదేవి బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయని ఆలయ బ్రహ్మోత్సవ నిర్వాహకులు దేవరకొండ కృష్ణమాచార్యులు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం దేవాలయం వద్ద ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని చిన్నకల్వల గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ మహమ్మాయిదేవి ఆలయంలో ప్రతీ ఏటా కన్నుల పండువగా బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నామని మాట్లాడారు. ఈ బ్రహ్మోత్సవాలు ఈనెల 8 నుండి ప్రారంభమై 12 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం మంటపారాధనలు, సహస్రనామ పూజలు, కుంకుమార్చనలు, మహా మంత్రపుష్పములు, దంపతులచే హోమ కార్యక్రమాలు తదితర ప్రత్యేక పూజలు వేదపండితుల మరియు అర్చకుల మంత్రోచ్చరాల మధ్య నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం సమయంలో శ్రీ మహమ్మాయి దేవి అమ్మవారిని పల్లకిలో ఉయ్యాల ఊపే కార్యక్రమం మరియు డోలోత్సవం, భజన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించినట్లు చెప్పారు. అమ్మవారిని దర్శించుకోవడానికి పెద్ద సంఖ్యలో భక్తులు తెలంగాణ, మహారాష్ట్ర, చత్తీస్ గడ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి తరలివస్తున్నారని ఆయన మాట్లాడారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై క్యూలైన్ ద్వారా మొక్కులు చెల్లించుకుంటున్నారు. అనంతరం భక్తులకు నిత్య అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆలయ బ్రహ్మోత్సవ నిర్వాహకులు తెలిపారు. మహమ్మాయిదేవి అమ్మవారు భక్తులకు కొంగుబంగారమై కోరిన కోర్కెలు తీర్చే తల్లిగా వరాలు అందిస్తుందని, ఆలయానికి వచ్చిన భక్తులు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్మాణీతులు, ఆలయ బ్రహ్మోత్సవ నిర్వాహకులు దేవరకొండ కృష్ణమాచార్యులు, దేవరకొండ రాధాకృష్ణమాచార్యులు, దేవరకొండ శ్రీధరాచార్యులు, ఈశ్వరచార్యులు, రాజబ్రహ్మాచార్యులు తదితరులు ఉన్నారు.

## మహాత్మా జ్యోతీరావు పూలే సేవలు నేటి యువతరం నేర్చుకొని సమాజసేవ చేయాలి.

**వచ్చే 200వ పూలే జయంతి కల్లా శంకర్ పల్లి బీసీ ఐక్యవేదిక భవనం నిర్మించుకుందాం**


**శంకర్ పల్లి ఏప్రిల్ 11(ప్రజాక్షేత్రం):**దేశాని సేవ చేసిన దేశభక్తులను, మహనీయుల చరిత్రలను నేటి తరం యువతీ యువకులు తెసుకొని సమాజసేవ చేయాలని శంకర్ పల్లి మున్సిపల్ కమిషనర్ యోగేష్ అన్నారు. మహాత్మా పూలే 199వ జయంతి సందర్భంగా శుక్రవారం శంకర్ పల్లి బస్ స్టాండ్ ఎదురుగా ఉన్న శిలా విగ్రహానికి పూల మాలలు వేసి బీసీ ఐక్య వేదిక ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ మహాత్మపూలే మహా ధైర్యవంతుడని, యువకుల్లో దేశ భక్తిని పెంపొందిన మహనీయుడని కొనియాడారు. మాజీ ఎంపీపీ విష్ణు పంతులు సత్యనారాయణ, మాజీ జెడ్పీటీసి విఠల్ లు మాట్లాడుతూ పూలే విగ్రహ స్థాపన కోసం స్వర్గీయ బీ.క్రిష్ణ, ఎం.నర్సింహ స్వామిలు ఎంతో కృషి చేశారని, వారి కష్ట ఫలమే నేటి ఈ విగ్రహ రూపమని, వీరికి తోడు ప్రేమ్ కుమార్ గౌడ్, శ్రీనివాస్ లు అండగా ఉన్నారని గుర్తు చేశారు. అప్పటి కాలంలో సమాజసేవతో పాటు బీసీలలో ఐక్యత పెంపొందిచడానికి అహర్నిషలు పోరాడిని పూలే సేవలు అజరామరమన్నారు. మళ్లీ వచ్చే పూలే 200వ జయంతి నాటికి శంకర్ పల్లిలో బీసీ ఐక్యవేదిక భవనం పూర్తి కావడానికి అందరూ శ్రద్ధ వహించాలన్నారు. సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్ నరేష్ కుమార్ మాట్లాడుతూ పూలే దేశం కోసం చేసిన సేవలకు ప్రజలు మహాత్మా అనే బిరుదునిచ్చారని, ఆయన సతీమణి సావిత్రి భాయి పూలే పెత్తందారులను ఎదిరించి అణగారిన ఆడపిల్లలందరిని ఏకం చేసి విద్యదానం చేసి మొట్టమొదటి భారతీయ మహిళ అని గుర్తుచేశారు. ప్రతీ గ్రామంలో పూలే విగ్రహ ఏర్పాటైనప్పుడే బీసీలలో పూర్తి ఐక్యత వచ్చినట్లని తెలిపారు. మార్కెట్ కమిటి వైస్ ప్రెసిడెంట్ కే.మోహన్, మాజీ కౌన్సిలర్ లు మాట్లాడుతూ మనమందరం పూలే బాటలో నడవాలని సమాజానికి పిలుపునిచ్చారు. విగ్రహ శ్రీకారకుల్లో ఒకరైన శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీలందరూ ఐక్యంగా ఉండి ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం చేయలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చంద్రమౌళి, ఎండి. మహమూద్, ప్రేమ్ కుమార్ గౌడ్, శ్రీనివాస్, రాజేశ్ గౌడ్, మార్కెట్ కమిటి డైరెక్టర్లు రవిందర్ రెడ్డి, ప్రశాంత్, సేవా ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు సీ.జైరాంరెడ్డి, జీఎస్ వేణేంద్రచారి, సభ్యులు రవిందర్, మాజీ ఎంపీటీసీలు భిక్షపతి, రాంచందర్, బీజేపీ నాయకులు బిర్ల సురేశ్, పండిత్ రావు, ఉపాధ్యాయులు రాములు, అంజయ్య, మాణిక్యం, బీసీ ఐక్య వేదిక కుల సంఘాల అధ్యక్షులు, ప్రజాప్రతినిదులు, ఎస్సీ హాస్టల్ మెట్రిన్ జయప్రదరెడ్డి, రాంపాల్, నర్సింలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ముదిరాజ్ నాయకులు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



## రైస్ మిల్ గుమస్తాల సమస్యలు వెంటనే పరిష్కరించాలి.

- సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు
- రైస్ మిల్ గుమస్తాల యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**సుల్తానాబాద్ ఏప్రిల్ 11(ప్రజాక్షేత్రం):**రైస్ మిల్ గుమస్తాల సమస్యలు వెంటనే పరిష్కరించాలని, సమస్యల కోసం ప్రతి గుమస్తా పోరాటం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు అన్నారు. సుల్తానాబాద్ రైస్ మిల్లు గుమస్తాల యూనియన్ ఆధ్వర్యంలో ముఖ్య సమావేశం పూసాల పెద్దమ్మ గుడి వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఐటియూ జిల్లా కార్యదర్శి ఎర్రబెల్లి ముత్యంరావు పాల్గొన్నారు. మొదటగా మహాత్మ జ్యోతిరావు పూలే 198 జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సామాజిక తత్వవేత్త, సంఘ సేవకుడు, ఉద్యమకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని కొనియాడారు. కుల నిర్మూలన కోసం కృషి చేయడమే కార్మికవర్గ కర్తవ్యంగా ఉండాలని అన్నారు. అదేవిధంగా నేడు రైస్ మిల్లు గుమస్తాలు కనీస వేతనం, వారాంతపు సెలవులు, పిఎఫ్, ఈఎస్ఐ, బోనస్, పనిగంటలు తదితర చట్టబద్ధమైన సౌకర్యాలు అమలు కాకుండా అనేక సమస్యలతో బాధపడుతున్నారని, ఈ సమస్యల పరిష్కారానికి రైస్ మిల్లు గుమస్తాలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అనంతరం 15 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా ఎరవెల్లి ముత్యంరావు, పురం హరికిషన్ రావు, అధ్యక్షులుగా మాతంగి రాజమల్లు, ప్రధాన కార్యదర్శిగా కందునూరి భగవాన్, ఉపాధ్యక్షులుగా వేగోళం అనిల్ గౌడ్, ఉస్తేం వినయ్, కోశాధికారిగా పెగడ కిషన్, కార్యదర్శులు, చొప్పరి అనిల్, కుదుదులగౌతం,ఉస్తేం ప్రశాంత్ వడ్డబోయిన చాణిక్య, ప్రచార కార్యదర్శులు, కోడూరి మహేష్, కంకణాల రాజ్ కుమార్, కార్యవర్గ సభ్యులు, మ్యాడ గోండ రమేష్, కందునూరి సదయ్య, కొల్లూరి కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.



## మేకలలో కలిసిన దుప్పి పిల్ల

**దమ్మపేట ఏప్రిల్ 11(ప్రజాక్షేత్రం):**



దమ్మపేట మండలంలో పెద్దగొల్లగూడెం గ్రామ పరిధిలో గ్రామానికి చెందిన కొందరు కాపలా దారులు తమ మేకల గుంపులో దుప్పి పిల్లని గమనించగా వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. దమ్మపేట ఫారెస్ట్ రేంజ్ అధికారి ఏ.కరుణాకర చారి తమ సిబ్బందితో కలిసి గ్రామ పెద్ద జలగం శ్రీనివాసరావు సమక్షంలో దుప్పిని స్వాధీనం చేసుకోడం జరిగింది అనంతరం దుప్పిని కిన్నెరసాని అభయ అరణ్యానికి తరలించారు.

## శంకర్ పల్లి మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించిన: కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ టికె. శ్రీదేవి

**శంకర్ పల్లి ఏప్రిల్ 11(ప్రజాక్షేత్రం):**శంకర్పల్లి మున్సిపల్ కార్యాలయాన్ని శుక్రవారం కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ టికె. శ్రీదేవి ఐఏఎస్ సందర్శించారు. పట్టణ పరిధిలో ఇంటి పన్నులు, షాపింగ్ కాంప్లెక్స్ లు తదితర విషయాలపై కమిషనర్ యోగేష్ తో కలిసి మున్సిపల్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం డీఆర్సీసీ షెడ్డు, చిల్డ్రన్స్ పార్క్ లను పరిశీలించి, అభివృద్ధి దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆమె సూచించారు. కార్యక్రమంలో మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ జాయింట్ డైరెక్టర్ ఫాల్గున్ కుమార్, ప్రత్యేక అధికారి సాయినాథ్, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## మునుగోడు లో బి ఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

**మునుగోడు,ఏప్రిల్ 11(ప్రజాక్షేత్రం):**మునుగోడులో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కూసుకుంట ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఏప్రిల్ 27న వరంగల్ లో జరిగే టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగర వేయాలిని కోరారు.20 సంవత్సరాల సిల్వర్ జూబ్లీ రజతోత్సవ సభ వరంగల్ బహిరంగ సభను విజయవంతం చేయాలని తెలిపారు.అనంతరం పార్టీ డైరీ ఆవిష్కరణ చేశారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకురాలు పాల్వాయి



స్రవంతి,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మందుల సత్యం,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పగిళ్ల సతీష్, ఎంపీటీసీ,పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెరిగిన నిత్యావసర సరుకుల పై నిరసనగా ప్రధాని మోదీ దిష్టిబొమ్మ దహనం

- రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం
- జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అంటూ నినాదాలు

**షాబాద్ ఏప్రిల్ 11(ప్రజాక్షేత్రం):**వంటగ్యాస్ ధర రూ.50 పెంచడం దారుణమని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు అన్నారు. శుక్రవారం షాబాద్ మండల కేంద్రంలో గ్యాస్ ధర పెంపును నిరసిస్తూ సర్కిల్ వద్ద ఆల్ ఇండియా మహిళా అధ్యక్షురాలు అల్కలాంబ ఆదేశాల మేరకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావు, రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఇందులో భాగంగానే జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ని విజయవంతం చేస్తూ, జై బాపు, జై భీమ్ అంటూ నినాదాలు చేస్తూ పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావు మాట్లాడుతూ దేశంలో ఇప్పటికే నిత్యవసర ధరలు పెరిగి సామాన్యుడు కొనలేని తినలేని పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా మహిళా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ కార్యక్రమం జరిగింది. రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ మహిళలకు మంచి భవిష్యత్తు ఉంటుందని తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లాలోని నియోజకవర్గాల బ్లాక్ ప్రెసిడెంట్ లు, మండల ప్రెసిడెంట్లు, మున్సిపల్ ప్రెసిడెంట్ లు, మహిళా నాయకురాలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ అమీర్అలీ ఖాన్ నీ గజ మాలతో సత్కరించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్

**నారాయణపురం,ఏప్రిల్ 11(ప్రజాక్షేత్రం):**తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ ని హైదరాబాదులోని సియాసత్ ఉర్దూ దినపత్రిక కార్యాలయంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ కైసర్ మర్యాదపూర్వకంగా కలిసి గజమాల తో ఘనంగా సత్కరించారు.అనంతరం అమీర్ అలీ ఖాన్ తో కైసర్ మాట్లాడుతూ చట్టసభలలో మైనార్టీల పక్షాన తమ గొంతు గట్టిగా వినిపించి మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయించాలి అని కోరడం జరిగింది.ఎమ్మెల్సీ అలీ ఖాన్ మాట్లాడుతూ మైనారిటీల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ పెద్ద పీట వేస్తుందని మైనారిటీల అభివృద్దే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యం అని,రాబోయే చట్ట సభలలో నా గొంతు వినిపించీ మైనారిటీల అభివృద్ధికి కృషి చేస్తానని అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి మైనారిటీల సమస్యలను తీసుకెళ్లి వెంటనే పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని అన్నారు.



# అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను కన్నెత్తి చూడని వ్యవసాయ అధికారులు

- వ్యవసాయ అధికారులు మండలంలో ఉన్నారా? లేరా?
- వడగండ్ల వానతో పంటలు,తోటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.
- ఎకరాకు రూ.50 వేల పరిహారాన్ని చెల్లించాలి.
- సీపీఐ రైతు సంఘం జిల్లా కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి



**కొండాపూర్,ఏప్రిల్ 11 (ప్రజాక్షేత్రం):**వడగండ్ల వాన గాలి వాన బీభత్సంతో కొండాపూర్ మండలంలో తీవ్రంగా నష్టపోయిన మామిడి రైతులను కూరగాయల రైతులకు ప్రభుత్వం ఎకరాకు రూ.50 వేల నష్టపరిహారాన్ని ప్రభుత్వం చెల్లించి ఆదుకోవాలని సిపిఐ రైతు సంఘం జిల్లా కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు.శుక్రవారం కొండాపూర్ మండల పరిధిలోని మారేపల్లి లో గాలి వాన బీభత్సంతో నష్టపోయిన మామిడి తోటలను సిపిఐ రైతు సంఘం జిల్లా కార్యదర్శి విష్ణు వర్ధన్ రెడ్డి సందర్శించి మామిడి రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా సిపిఐ రైతు సంఘం జిల్లా కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గాలి వడగండ్ల వాన కురవడంతో పెద్ద ఎత్తున మామిడి పంట రైతులు నష్టపోయారని మామిడికాయలు నేలరాలయన్నారు.ప్రభుత్వ మామిడి రైతులను ఆదుకోవడానికి ఇప్పటివరకు క్షేత్రస్థాయిలో నష్టపరిహారాన్ని అంచనా వేయడంలో విఫలమైందని విమర్శించారు. కొండాపూర్ మండలంలోని మారేపల్లి గ్రామంలో 100 ఎకరాలపైగా మామిడి తోటలు అనంతసాగర్ లో 70 ఎకరాలు మామిడి తోటలో మామిడి పంట నేల రాలిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి మామిడి తోటలను సందర్శించిన నష్టపరిహారాన్ని అంజనా వేసి ఎకరాకు 50 వేల రూపాయల నష్టపరిహాన్ని చెల్లించాలన్నారు.ఈ కార్యక్రమంలో నష్టపోయిన మామిడి రైతులు వీరన్న, మల్లేశం,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ లో ఘనంగా గావ్ చలోబస్తీ చలో కార్యక్రమం

**సుల్తానాబాద్ ఏప్రిల్ 11(ప్రజాక్షేత్రం):**సుల్తానాబాద్ మున్సిపాలిటీ 6వ వార్డు సుభాష్ నగర్ లో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి పిలుపు మేరకు బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవ రెడ్డి ఆదేశాల మేరకు భారతీయ జనతా పార్టీ సుల్తానాబాద్ అధ్యక్షులు కూకట్ల నాగరాజు ఆధ్వర్యంలో గావ్ చలోభస్తీ చలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ఆతిధిగా బిజెపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి హాజరయ్యారు. మొదటగా పెరిగిద్దల హనుమాన్ దేవాలయం లో పాఠశాలలో స్వచ్ఛ భారత్ కార్యక్రమములో బాగంగా దేవాలయాన్ని, పాఠశాలను శుద్ధి చేశారు. బిజెపి జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ... దేశంలోని ప్రతి రాష్ట్రములో ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయి. దేశంలో ప్రతి బస్తిలో క్రియ శీలాక కార్యకర్తలతో కలిసి ప్రతి బస్తిలో సమస్యల గురించి, మరియు కార్యకర్తల సమస్యలో బాగోగుల గురించి మరియు దేశంలో జరుగుతున్న అభివృద్ధి గురించి తెలియజేసారు. నరేంద్ర మోడీ మన దేశానికి అందించిన అభివృద్ధి సుల్తానాబాద్ మండలానికి ఎంతగానో తోడ్పడిందని కొనియాడారు. అనంతరం బిజెపి నాయకులు మిట్టపల్లి ప్రవీణ్ 60 సంవత్సరాలు నిండిన వృద్ధ మహిళలకు చీరలు, వృద్ధులకు పంచలు పంపిణి చేశారు. బస్తీ వాసులతో కలిసి బిజెపి నాయకులు సహపంక్తి భోజనం చేశారు. ఈకార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు, జీల్లా కార్యదర్శి సౌదరి మహేందర్ యాదవ్, ఎనగందుల ఎల్లయ్య, సలిగంటి కొమురయ్య, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు చాతరాజు రమేష్, మహిళలు, బిజెపి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## మహాత్మ జ్యోతిబా పూలే ఆశయాలను కొనసాగిద్దాం

**నవాబు పేట ఏప్రిల్ 11(ప్రజాక్షేత్రం):**మహాత్మా జ్యోతిబా పూలే ఆశయాలను కొనసాగిద్దామని ఎంఎస్పి వికారాబాద్ జిల్లా నాయకులు గుట్టకింది రవి కుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి చిట్టిగిద్ద కిష్టయ్య మాదిగ అన్నారు. శుక్రవారం స్థానిక మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జ్యోతిబా పులే 198 వ జయంతోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. జ్యోతిబాపూలే 1827 వ సంవత్సరంలో వెనుకబడిన తరగతి కుటుంబంలో జన్మించి, విద్యను అభ్యసించడానికి వెళ్ళినప్పుడు అనేక రకాలుగా కులవివక్ష ఎదుర్కొన్నాడని తెలిపారు. ఆయన అందరికీ విద్య, ఉపాధి అవకాశాల కోసం పోరాట నిర్వహించి మనుషులంతా ఒకటే కులమతాలు లేని సమాజం నిర్మించాలని, ప్రతి ఒక్కరికి విద్య ద్వారానే అది సాధ్యం అవుతుంది అని స్త్రీలు కూడా చదువుకోవాలని తెలిపారన్నారు. జ్యోతి రావ్ పూలె 198వ జయంతి చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది. అట్టడుగు వర్గాల హక్కుల సాధనకై, అనునిత్యం పోరాడి, విద్యా ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమని నమ్మి పూలే దంపతులు ఈ దేశానికి అశేషమైన సేవలు అందించారు, వారి స్ఫూర్తిని ముందు తరాలకి పరిచయం చేయాలనీ వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండలం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శివ ప్రసాద్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు దాసరి సుధాకర్ మాదిగ, అనిల్ మాదిగ, బషీర్ తదితరులు పాల్గొన్నారు.



## అత్వెల్లి గ్రామం ఆభివృద్ధికి ఆమడ దూరం

- దళిత కాలనీ మోరీలు డ్రైనేజీ అస్తవ్యస్తంగా
- అంగన్వాడి సెంటర్ చుట్టునురుగు నీరు పిచ్చి మొక్కలు అధికం
- పట్టించుకొని అధికారులు




**వికారాబాద్ ఏప్రిల్ 11(ప్రజాక్షేత్రం):**జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న అత్తిల్లి గ్రామంలో మురుగునీరు డ్రైనేజీ వ్యవస్థ దోమల ఈగలతో గ్రామస్తులు జీవిస్తున్నారు. అంగన్వాడి భవనం చుట్టూ మురుగునీరు చెత్తాచెదరం ఈగలు దోమలు అధికం మురుగు నీరు ఎక్కడికఅక్కడ జమ పట్టించుకోని పంచాయతీ సిబ్బంది. వెంటనే అతెల్లి గ్రామాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి డిమాండ్ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామాల సర్వే నిర్వహించడం జరుగుతోంది. ఈ సందర్భంగా వికారాబాద్ మండల పరిధిలోని అత్తివేలి గ్రామంలో సర్వే నిర్వహిస్తూ గ్రామ ప్రజలతో ముచ్చటించడం జరిగింది. గ్రామంలో మొరుగునీరు చెత్తాచెదరం ఇండ్ల చుట్టూ పందులు ఈగలు మధ్యలో మా బ్రతుకులు విలజిస్తున్నాం అన్నారు. తాగడానికి మంచినీళ్ళు సక్రమంగా రావడం లేదు అసలు రావడం లేదు అధికారులు పట్టించుకోవడం లేదు స్మశాన వాటిక చుట్టుపహరి గోడ లైట్లు వాటర్ లేదు. సిసి రోడ్లు కరువైనాయి వీధులైన సక్రమంగా లేవు. ప్రభుత్వం 6 గ్యారెంటీలు అమలు చేయడం లేదు గ్రామంలో కమ్యూనిటీ హాలు వెంటనే ఏర్పాటు చేయాలి. వీధిలైట్లు మోరియలు డ్రైనేజీ వ్యవస్థ బాగు చేయాలి అధికారుల నిరంతర పర్యవేక్షణ చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. పై సమస్యలు పరిష్కరించు ఆందోళన చేద్దామని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నవీన్ కుమార్, సత్యనారాయణ గ్రామస్తులు స్వామి దాసు సంగయ్య లక్ష్మణ్ నర్సింలు మల్లయ్య నరసింహులు బాబు రాజేష్ గోపాల్ శ్రీనివాస్ అనంత రాములు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహత్మ జ్యోతిరావు పూలే విగ్రహనికి పూలమాల వేసి నివాళులు అర్పించిన డా.కొరిపల్లి శ్రీనివాస్

**తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు**

**ఖమ్మం,ఏప్రిల్ 11(ప్రజాక్షేత్రం):** ఖమ్మం నగరంలో వైరా రోడ్ పూలే ప్రాంగణంలో జ్యోతిరావు పూలే విగ్రహానికి డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ పులమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యా మరియు సమాజ సేవకై తన జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు అన్నారు. ఆడపిల్లల చదువుల కోసం ఎన్నో పాఠశాలలు వసతి గృహాలు నెలకొల్పి అనేకమంది విద్యార్థులకు జీవితాల్లో వెలుగు నింపిన మహానుభావుడు సత్యశోధక సమాజం ద్వారా నిరుపేదలకు వివాహాలు జరిపించి బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం నిరంతరం కృషి చేసిన మహానుభావుడు అని ఆయన కృషిఫలితమే. ఈరోజు అభివృద్ధి మూలాలుగా నిలుస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో కుక్కల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## డ్రగ్స్,గంజాయి రహిత సమాజాన్ని నిర్మిద్దాం:డివైఎఫ్ఐ



**వలిగొండ,ఏప్రిల్ 11(ప్రజాక్షేత్రం):**డ్రగ్స్,గంజాయి రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కవిడే సురేష్ అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఏప్రిల్ 14 వ తేది నుండి 20 వ తేది వరకు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య ఆధ్వర్యంలో డ్రగ్స్,గంజాయి వద్దు మన ఆరోగ్యం ముద్దు, ఆన్లైన్ బెట్టింగులు వద్దు మన కుటుంబం ముద్దు అనే నినాదంతో 250 కిలోమీటర్లు 55 గ్రామాలు కలుపుకొని యువ చైతన్య సైకిల్ యాత్ర నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.శుక్రవారం మండల కేంద్రంలో యువ చైతన్య సైకిల్ యాత్రకు సంబంధించిన కరపత్రాలను బీసీ కాలనీ,శ్రీ వెంకటేశ్వర కాలనీలో యువకులకు ఇచ్చి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కవిడే సురేష్ మాట్లాడుతూ హైదరాబాద్ మహానగరానికి కూతవేటు దూరంలో ఉన్న యాదాద్రి భువనగిరి జిల్లాలో యదేచ్ఛగా డ్రగ్స్ గంజాయి ఆన్లైన్ బెట్టింగ్ విపరీతంగా సాగుతుందని 17 సంవత్సరాల నుండి 40 సంవత్సరాలలోపు యువకులు వీటికి బానిసలుగా మారి బంగారం లాంటి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు వడ్డెమాన్ మధు ,జరుగుమల్ల శ్రీకాంత్,బండమీది సుందరయ్య,వరికుప్పల రవి,నారి వెంకటేష్,శ్రీను అనగంటి గణేష్,నల్లగంటి సాయి ,అయోధ్య తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ రజతోత్సవ సభ ను జయప్రదం చేయండి:ఎంపీ వద్దిరాజు

**ఖమ్మం,ఏప్రిల్ 11(ప్రజాక్షేత్రం):**బీఆర్ఎస్ రజతోత్సవ సభ జయప్రదం చేయడంలో సత్తుపల్లి నియోజకవర్గ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొనాలని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు.శుక్రవారం కల్లూరు మండలంలోని డీఎన్ పీ ఫంక్షన్ హాలులో మండల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.సమావేశంలో సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తో కలిసి ఎంపీ రవిచంద్ర పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభ రాష్ట్రంలో కనీవినీ ఎరుగని రీతిలో జరుగుతుందని అన్నారు.10 లక్షల మంది తో జరిగే సభకు గ్రామ గ్రామం నుంచి పార్టీ కార్యకర్తలు బయలుదేరి రావాలని పిలుపునిచ్చారు. రజతోత్సవ సభ రాష్ట్రంలో గులాబీ పండగ వలె జరుపుకుంటున్నామని ఈ పండుగలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.కల్లూరు మండలం నుంచి పెద్ద ఎత్తున కదలిరావాలని వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## మహత్మ జ్యోతిబాపూలే స్ఫూర్తితో కుల రహిత సమాజం కోసం కృషి చేద్దాం.

**కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్**

**కొండాపూర్,ఏప్రిల్ 11 (ప్రజాక్షేత్రం):**

మహాత్మ జ్యోతి రావ్ పూలే స్ఫూర్తితో కుల రహిత సమాజం కోసం కృషి చేయాలని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ అన్నారు. సంఘసంస్కర్త సామాజిక తత్వవేత్త మహాత్మ జ్యోతిబాపూలే గారి 198వ జయంతి సందర్భంగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ కలరహిత సమాజం కోసం మనువాదంపై ఉక్కు పిడికిలి బిగించి పోరాడిన యోధుడు పూలే అని అన్నారు. చదువుతోనే సమాజం మార్పుకు దోహదపడుతుంది అని అయన ముందుగా బాలికలకు పాఠశాలలు పెట్టి పాలకులు విద్యా వైద్యం పట్ల నిర్లక్ష్యం చేస్తున్నాయని అన్నారు.మనుషులను మనుషులుగా చూడలేని మనువాదం పై పోరాటంతో పూలే నిజమైనా నివాళులు అర్పించడం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అశోక్,జిల్లా ఉపాధ్యక్షులు మద్దూరి శివకుమార్,న్యాయవాది సుభాష్,జిల్లా సహాయ కార్యదర్శులు ప్రవీణ్ దాస్,జిల్లా కమిటీ సభ్యులు కొత్తపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి




**భోగాపురం ఏప్రిల్ 11(ప్రజాక్షేత్రం):**భోగాపురం నాలుగో అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార వారోత్సవాలలో భాగంగా ప్రస్తుత కాలంలో చిన్నారుల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు తగినంత శ్రద్ధ వహించాలని అంగన్వాడి సూపర్వైజర్ శాంతకుమారి పిలుపునిచ్చారు. పిల్లలకు న్యూట్రిషన్ ఫుడ్ అలవాటు చేయాలని ఫాస్ట్ ఫుడ్లో వైపు వారి మనసు వెళ్లకుండా జాగ్రత్త వహించాలని.. లేని పక్షములో వాటిని తింటే వల్ల అనారోగ్యాలు ఏర్పడతాయి అని అన్నారు.. అంగన్వాడి కేంద్రం ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అందిస్తున్న పౌష్టికాహారం పిల్లలకు అందించిన వల్ల పిల్లల ఆరోగ్యవంతులుగా ఉంటానని ఆమె తల్లిదండ్రులకు సూచించారు. పరిశుభ్రతతోనే ఆరోగ్యము అంగన్వాడి కేంద్రాల్లో చదువుతున్న మూడు నుంచి ఆరు ప్రజలకు పిల్లలు పరిశుభ్రంగా ఉండేలా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని ఆరోగ్య కేంద్రం ఏఎన్ఎం పద్మావతి పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు పిల్లలకు పలు రకాల ఫాస్ట్ ఫుడ్ లో ఉన్న వల్ల రోజురోజుకీ వారు ఆరోగ్యానికి వస్తున్నాయని అందుకు తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలిని సూచించారు. అలాగే పిల్లలకు ఏదైనా తినేటప్పుడు కానీ ఏ పని చేసినా తరువాత గాని చేతులు కడుక్కునే విధానం నేర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ శాంతకుమారి అంగన్వాడి ఉపాధ్యాయులు తులసి, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**బోగాపురం ఏప్రిల్ 11(ప్రజాక్షేత్రం):**భోగాపురం మండలం పోలిపల్లి తన స్వగృహం వద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మార్క్ ఫెడ్ చైర్మన్, నెల్లిమర్ల టిడిపి ఇన్చార్జ్ కర్రోతు బంగార్రాజు ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బంగార్రాజు మాట్లాడుతూ ఆనాడు సమ సమాజ నిర్మాణంలో పూలే కీలక పాత్ర పోషించారన్నారు. స్త్రీ, పురుష సమానత్వం కోసం జీవితాంతం కృషి చేశారని కొనియాడారు. ఆయన జీవితం ఆదర్శమని, అందరికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధికార ప్రతినిధి గేదల రాజారావు, ప్రొఫెషనల్ వింగ్ విజయనగరం పార్లమెంట్ అధ్యక్షులు రాజశేఖర్ కాళ్ల, క్లస్టర్ ఇంచార్జీలు సామంతల సోంబాబు , దాసరి అప్పలస్వామి, తెలుగు యువత నాయకులు చందక ఆనంద్ రావు, తోగుల రెడ్డి , లింగలవలస సర్పంచ్ బుగత రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల్లా కొత్వాల్ నీ మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కైసర్




**నారాయణపురం,ఏప్రిల్ 11(ప్రజాక్షేత్రం):**తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన ఉబేదుల్లా కొత్వాల్ ని హైదరాబాదు లోని హజ్ హౌస్ లో సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి,పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉబెదుల్లా కొత్వాల్ మాట్లాడుతూ మైనారిటీ కార్పొరేషన్ ద్వారా అర్హులైన లబ్ధిదారులకు రుణాలు అందజేసి,మైనారిటీల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.మైనారిటీల అభివృద్ధికి దోహద పడతా అని భరోసా కల్పించినందుకు ఉబెదుల్లా కొత్వాల్ కి కైసర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## వలిగొండ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**వలిగొండ,ఏప్రిల్ 11 (ప్రజాక్షేత్రం):**యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ మరియు క్వార్టర్స్ ను స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన స్థానికుల కోరిక మేరకు పోలీస్ స్టేషన్ ను అన్ని విధాలుగా మోడల్ స్టేషన్ గా తీర్చిదిద్దాలని కోరగా ఆధునికరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఎస్సై వి యుగంధర్ గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు.

# బాలీవుడ్ పద్ధతి మార్చుకోవాలి..!



తెలుగు ప్రేక్షకులకు హీరోయిన్ రాశీ ఖన్నా గురించి పరిచయం అక్కర్లేదు. నార్త్ బ్యూటీ అయినప్పటికీ సౌత్ఆడియన్స్‌ను అలరించడంలో సక్సెస్ సాధించింది. తన అందం నటనతో స్పెషల్ ఇమేజ్ ని క్రియేట్ చేసుకుంది. 2013 నుంచి ఈ బ్యూటీ వరుసగా సినిమాలు చేస్తూనే వస్తుంది. కానీ తెలుగులో ఒక్క బ్లాక్ బస్టర్ హిట్‌ను కూడా తన ఖాతాలో వేసుకోలేకపోయింది. ఎంతో మంది స్టార్స్ తో నటించిన సాలిడ్ హిట్ దక్కించుకోలేకపోయింది. ప్రజంట్ ఎక్కువగా తమిళ, హిందీ చిత్రాల్లో నటిం మెప్పిస్తుంది. అయితే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈ అమ్మడు బాలీవుడ్ ఇండస్ట్రీ మీద వైరల్ కామెంట్స్ చేసింది. 'ఈ మధ్యకాలంలో దక్షిణాదిలో సినిమా డబ్బింగ్ చిత్రాలుగా అన్ని భాషల్లో ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంటున్నాయి. దీని వల్ల ఆ సినిమాల్ని రీమేక్ చేసిన బాలీవుడ్ చిత్రాలు బాక్సాఫీసు వద్ద అంతగా ఆడటంలేదు. ఇది అందరూ అంగీకరించాల్సి విషయం. ఈ కోవలో ప్రయాణిస్తున్న హిందీ పరిశ్రమ సినిమాలు తీసే పద్ధతి మార్చుకోవాలి. ప్రస్తుతం ప్రేక్షకులు కొత్త కథలే ఇష్టపడుతూ వాటికే మొగ్గు చూపుతున్నారు. ఓటీటీలు కూడా వైవిధ్యమైన కథలతో సినీ ప్రియులను మెప్పించే ప్రయత్నం చేస్తున్నాయి. ఇలాంటి సమయంలో మనం కొత్తదనం నిండిన కంటెంట్‌తో అభిమానుల్ని కట్టిపడేసే ప్రయత్నం చేయాలి. ప్రస్తుతం ఇటు దక్షిణాదిలోనూ.. అటు ఉత్తరాదిలోనూ నా సినీ ప్రయాణం సాగుతుంది. మంచి సినిమాల్లో భాగం కావడానికి ఇండస్ట్రీ, భాష తో సంబంధం లేదు. ఎందుకంటే భావోద్వేగాలు అనేవి అన్ని భాషల్లో ఒకే విధంగా ఉంటాయి. కానీ సంస్కృతి, సాంప్రదాయల విలువల్లో కొంచెం వ్యత్యాసం ఉంటుంది అంతే..' అని తెలిపింది రాశీ ఖన్నా.

# ప్రభాస్‌కు భారీ ఆఫర్.. డబ్బులతో పనికాదన్న హీరో..!



రెబల్ స్టార్ ప్రభాస్ ఎంత బిజీగా ఉన్నాడో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. వరుస సినిమాల్లో నటిస్తూ ఫుల్ బిజీగా ఉన్నాడు. అంతేకాకుండా కొత్త సినిమాలను లైన్‌అప్ చేయడంలో కూడా అదే జోరు కనబరుస్తున్నాడు. ప్రభాస్‌కు ఉన్న క్రేజ్‌తో సినిమాలో కాకుండా చాలా బ్రాండ్‌లు కూడా ప్రకటనల కోసం ప్రభాస్‌ను రీచ్ అవుతున్నాయంట. ఇంత బిజీగా ఉన్న ప్రభాస్ కి ఒక బ్రాండ్ అడ్వర్టైజ్మెంట్ లో నటించాలని ఆఫర్ వచ్చిందంట. కేవలం మూడు రోజుల్లో ముగుస్తుంది. త్రీ వర్కింగ్ డేస్ కి గాను ప్రభాస్ కు ఏకంగా 25 కోట్లు ఆఫర్ చేశారు. కానీ ప్రభాస్ మాత్రం సింపుల్ గా నో చెప్పారు. అయినా సదరు బ్రాండ్ పట్టు వదలకుండా భారీ మొత్తంలో మరో ఆఫర్ చేసిందట. దీంతో ప్రభాస్ తన దగ్గర డబ్బులతో పనికాదని తేల్చి చెప్పాడట. దీంతో చేసేదేమీ లేక ఆ సంస్థ తన ప్రయత్నాలను మానుకుందని తెలుస్తోంది. కానీ డార్లింగ్‌కు ఇంత గట్టిగా నో చెప్పి ఆ బ్రాండ్ ఏంటని, అది కచ్చితంగా ప్రజల, అభిమానులను ఇబ్బందుల్లో పెట్టేదే అయి ఉంటుందని ఫ్యాన్స్ అనుకుంటున్నారు.



# అట్లీ ఫస్ట్ చాయిస్ బన్నీ కాదు..!

ఇపుడు పాన్ ఇండియా అంతా మాట్లాడుకుంటున్న భారీ చిత్రం ఏదన్నా ఉంది అంటే అది తమిళ టాలెంటెడ్ యువ దర్శకుడు అట్లీ అలాగే ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ల కలయికలో తెరకెక్కించనున్న సినిమానే అని చెప్పవచ్చు. ఎప్పుడు నుంచో ఆసక్తి రేపుతున్న ఈ సినిమా ఎట్టకేలకి అనౌన్స్ అయ్యింది. హిందీ మార్కెట్ లో అట్లీ అలాగే అల్లు అర్జున్ ఇద్దరూ జవాన్, పుష్ప 2 సినిమాలతో ఇండస్ట్రీ రికార్డులు తిరగరాశారు. సల్మాన్ ఖాన్ తో ప్లాన్ చేసుకున్న సినిమానే ఇపుడు అల్లు అర్జున్ తో అట్లీ ఓకే చేసుకున్నాడని సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తుంది. హాలీవుడ్ నటుడు విల్ స్మిత్ ప్రస్తావన వచ్చినపుడే ఇండియన్ సినిమాకి హాలీవుడ్ సినిమాకి కనెక్షన్ గా ఓ సినిమాని అట్లీ చేస్తున్నాడు అని అర్థం అయ్యింది. అయితే ఎందుకో ఈ సినిమాకు సల్మాన్ నో చెప్పాని, దాంతో ఈ సినిమా బన్నీ దగ్గరకు వచ్చిందని టాక్ నడుస్తోంది. ఇక ఇపుడు అల్లు అర్జున్ సినిమా అనౌన్సమెంట్ ఆ పోస్టర్స్ చూస్తుంటే హాలీవుడ్ సినిమా రేంజ్ లోనే తలపిస్తున్నాయి.


# అది అందరూ అడిగే ప్రశ్నే..!

"నేనెప్పటికీ సమాధానం చెప్పలేని ప్రశ్న ఏదైనా ఉందంటే.. అది.. బెంగళూరు, ముంబైలలో ఏది ముఖ్యం?" అని బాలీవుడ్ భామ దీపిక పదుకొణే చెప్పింది. ఈ ప్రశ్నలకు తాను కలలో కూడా సమాధానం చెప్పలేనని చప్పిందామే. తాజాగా తన ఇన్‌స్టాలో ఓ సరదా వీడియో పంచుకున్నారు. అందులో ఈ రెండు నగరాల గురించి మాట్లాడారు. "నా చిన్నతనమంతా బెంగళూరులోనే గడిచింది. నేను దాన్ని మిస్ అవుతున్నాను. అక్కడకు వెళ్లినప్పడల్లా నా ఇంటికి వెళ్లినట్లు అనిపిస్తుంటుంది. నా జీవితంలో ఎక్కువ భాగం అక్కడే గడిపాను. నా స్నేహితులంతా ఆ ఊర్లోనే ఉంటారు. నా స్కూల్, కాలేజీ అన్ని బెంగళూరులోనే ఉన్నాయి. అందుకే అక్కడకు వెళ్లగానే అప్పటి రోజులు గుర్తుకు వస్తాయి. ఇక ముంబయి నాకు వృత్తిపరంగా జీవితాన్నిచ్చింది. ప్రస్తుతం ఇక్కడ నివసిస్తున్నా. అందుకే ఈ రెండు నగరాలు నాకు ఎప్పటికీ ప్రత్యేకమే. రెండింటిలో ఏది ఇష్టమో చెప్పమంటే చెప్పలేను. నా జీవితాన్ని ఈ రెండు నగరాలు ప్రభావితం చేశాయి" అని చెప్పారు. ఈ విడియో కింద ఈ ప్రశ్న తనను అందరూ అడుగుతుంటారని రాసింది.



# ఎస్ఎస్ఎంబీ29 నుంచి మహేష్ బ్రేక్..!

దర్శకధీరుడు రాజమౌళి తన తదుపరి సినిమాను సూపర్ స్టార్ మహేష్ బాబుతో చిత్రీకరిస్తున్నాడు. ఈ సినిమా 'ఎస్ఎస్ఎంబీ29' వర్కింగ్ టైటిల్‌తో షూటింగ్‌ను శరవేగంగా జరుపుకుంటుంది. ఈ సినిమా నుంచి వరుస లీక్‌లు వస్తూ మూవీపై క్రేజ్‌ను అంతకంతా పెంచుకుంటూ పోతోంది. అయితే తాజాగా ఈ సినిమా గురించి షాకింగ్ వార్త ఒకటి ప్రస్తుతం సినీ సర్కిల్స్ హల్‌చల్ చేస్తోంది. అందేంటే.. ఈ సినిమా నుంచి మహేష్ బాబు బ్రేక్ తీసుకున్నారట. ఫ్యామిలీతో టైమ్ గడపాలనే మూడు నుంచి నాలుగు నెలల పాటు షూటింగ్‌లో పాల్గొనడం కుదరదని జక్కన్నకు చెప్పేశాడట. చేసేదేమీ లేక రాజమౌళి కూడా ఓకె చెప్పేసి.. మహేష్‌లేని సన్నివేశాల చిత్రీకరణపై ఫోకస్ పెడుతున్నాడని టాక్ నడుస్తోంది. మహేష్ పాస్‌పోర్ట్‌ను రాజమౌళి తీసుకున్నారని వార్తలు వచ్చిన క్రమంలో ఇటీవల మహేష్ తన పాస్‌పోర్ట్ చూపుతూ ఎయిర్‌పోర్ట్ వెళ్తున్న విజువల్స్ సోషల్ మీడియాను షేక్ చేశాయి. అయితే అప్పుడు మహేష్ వెళ్తోంది.. ఫ్యామిటీ ట్రిక్‌కేనని.. బ్రేక్ గురించి రాజమౌళిని ఒప్పించి పాస్‌పోర్ట్ తీసుకుని ఫ్యామిలీ ట్రిప్‌కు మహేష్ వెళ్లాడన్న వార్తలు ఇప్పుడు జోరందుకున్నాయి. మరి వీటిపై మహేష్ కానీ, మూవీ టీమ్ కానీ ఏమైనా క్లారిటీ ఇస్తుందేమో చూడాలి.



Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R Publications, #6-31880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50 Shankar pally, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR.
Phone number 9177920459, email id : prajakshetram1@gmail.com, https://prajakshetram.in, RNI NO. TELTEL/12330